# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 313 | పేజీలు 18 | వేల 4/- | ఆదివారం 2 నవంబర్ 2025


## సుస్థిర ప్రభుత్వంతోనే

# సుపరిపాలన, అభివృద్ధి

- ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- పింఛన్లపై రూ.50,764 కోట్ల ఖర్చు: దేశంలోనే రికార్డు
- టెక్నాలజీతో తుఫానుపై సమర్థ పోరాటం
- ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుంది: సీఎం వ్యాఖ్య
- విశాఖలో రూ.1.33 లక్షల కోట్ల గూగుల్ పెట్టుబడి
- ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి
- కాశీబుగ్గ ఘటనపై సీఎం విచారం, బాధ్యులపై చర్యలు
- సభలో 2 నిముషాల పాటు మౌనం పాటించి మృతులకు సంతాపం
- కదిరి నియోజకవర్గం, పెద్దన్నవారిపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఫేక్ ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



"ప్రియమైన ఆంధ్ర ప్రజలారా, సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమవుతుంది. మన ప్రభుత్వం లక్ష్యం ఒకటే – మీ సంక్షేమం, మీ సంతోషం. ప్రతి కుటుంబం ఆర్థిక భద్రతతో, ప్రతి వృద్ధుడు గౌరవంగా జీవించాలనే నిబద్ధతతోనే మేము ముందుకు సాగుతున్నాం. పింఛన్ పంపిణీ నుంచి విపత్తు నిర్వహణ వరకు ప్రతి పనిలో టెక్నాలజీని ప్రజల సేవకే వినియోగిస్తున్నాం. పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా, రాయలసీమను రతనాల సీమగా తీర్చిదిద్దడం మన సంకల్పం. అభివృద్ధి, పారదర్శకత, న్యాయం – ఇవే మన పథం. మీ విశ్వాసమే నా శక్తి, మీ సంతోషమే నా విజయమని గుర్తుంచుకోండి. కలిసి నడిస్తే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆపలేరు."

– సీఎం చంద్రబాబు నాయుడు



"మొంథా" తుఫాను సమయంలో అచంచల సేవా స్ఫూర్తితో ప్రాణాలకు తెగించి పనిచేసిన వీర సేవకులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విపత్తు సమయంలో ప్రజల రక్షణలో, సహాయక చర్యల్లో విశేషంగా సేవలందించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో పాటు 137 మంది "మొంథా ఫైటర్లను" సీఎం క్యాంపు కార్యాలయంలో సత్కరించారు. వారికి సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి, "సేవే నిజమైన శౌర్యం - మీ త్యాగమే ప్రభుత్వ గౌరవం" అని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

### కాశీబుగ్గ విషాదం పట్ల ప్రభుత్వం తీవ్ర విచారం

## మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల ఆర్థిక సాయం



- తీవ్రంగా గాయపడిన వారికి రూ.3 లక్షల సాయం
- ఘటన జరిగిన వెంటనే అందరినీ అప్రమత్తం చేశాం
- ఇకపై ప్రైవేటు వ్యక్తులు నిర్మించిన దేవాలయాలపై నిరంతర పర్యవేక్షణ
- పలాసలో విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్
- కాశీబుగ్గ ఆలయంలో తోపులాట జరిగిన ప్రాంతం పరిశీలన
- పలాస సీహెచ్ సీలో క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి లోకేష్



## సుస్థిర ప్రభుత్వంతోనే

# సుపరిపాలన, అభివృద్ధి

- ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- పింఛన్లపై రూ.50,764 కోట్ల ఖర్చు: దేశంలోనే రికార్డు
- టెక్నాలజీతో తుఫానుపై సమర్ధ పోరాటం
- ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుంది: సీఎం వ్యాఖ్య
- విశాఖలో రూ.1.33 లక్షల కోట్ల గూగుల్ పెట్టుబడి
- ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి
- కాశీబుగ్గ ఘటనపై సీఎం విచారం, బాధ్యులపై చర్యలు
- సభలో 2 నిముషాల పాటు మౌనం పాటించి మృతులకు సంతాపం
- కదిరి నియోజకవర్గం, పెద్దన్నవారిపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఫేక్ ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కదిరి నవంబర్ 1 (ఎల్లో సింగం):** ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గత పాలకుల్లా ఇంట్లో కూర్చుని బటన్ నొక్కే అవకాశం ఉన్నా.. ప్రజా నాయకుడిగా ప్రజల్లో ఉండేందుకే ప్రతీ నెలా స్వయంగా వచ్చి పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజల మధ్య ఉండే మనిషిగా పరదాలు కట్టుకుని పర్యటనలు చేయడం తమకు రాదని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని పెద్దన్నవారిపల్లిలో ముఖ్యమంత్రి పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజావేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 94 శాతం స్ట్రైక్ రేట్ తో ప్రజలు గెలిపించిన కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికే పెద్దపీట వేస్తూ సుపరిపాలన అందిస్తోందని అన్నారు. గత పాలకులు ఒక్క పెన్షన్ ఇవ్వడానికే 2.65 లక్షల మంది వాలంటీర్లను పెట్టుకున్నారని, వారి కంటే మెరుగ్గా ఇప్పుడు మూడు గంటల్లోనే పెన్షన్ అందజేస్తున్నామని అన్నారు. గతంలో హెలికాప్టర్ లో వెళ్తూ కింద చెట్లు నరికేసిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడా పరిస్థితి లేదని అన్నారు. అప్పటి పాలనకు, ఇప్పటికీ ప్రజలు తేడా గమనించాలని అన్నారు. అభివృద్ధి అజెండాతో పనిచేస్తున్న బీజేపీ ప్రభుత్వం గత 25 ఏళ్లుగా గుజరాత్‌లో అధికారంలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గత పాలకులు ధ్వంసం చేశారని అన్నారు. ఇప్పుడు మళ్లీ చేసిన వాటినే మొదలు పెట్టాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. అభివృద్ధి చేసిన పనులు ధ్వంసం అయితే మళ్లీ వాటినే పునరుద్ధరించటం కష్టతరం అవుతుందని..ప్రజలంతా ఆలోచించి ప్రభుత్వానికి సహకరిస్తేనే శాశ్వతంగా మంచి జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### పింఛన్లపై చేసిన వ్యయం దేశంలోనే అతిపెద్ద డీబీటీ

"మనదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడం లేదు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాం. వయోవృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేతలు, గీత కార్మికులు... ఇలా 28 వర్గాలకు పింఛన్ అందిస్తూ న్యాయం చేస్తున్నాం. ఇందుకోసం ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు పింఛన్లపై రూ.50,764 కోట్లు ఖర్చు చేశాం. ఇది దేశంలోనే ఒక రికార్డు. ఇందులో ఒక్క మహిళలకే 59 శాతం అంటే రూ.29,951 కోట్లు పింఛన్లు అందిస్తున్నాము. రాష్ట్రంలో 4.93 కోట్ల మంది జనాభా ఉంటే...అందులో 13 శాత మందికి పెన్షన్లు ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వంలో వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకు వితంతు పింఛను ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక వెంటనే మంజూరు చేస్తోంది. ఈ నెలలోనే కొత్తగా 8,151 మందికి వితంతు పింఛన్లు ఇస్తున్నాం. 2 నెలలుగా పింఛను తీసుకోని 1,55,398 మందికి రూ.127 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,026 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### టెక్నాలజీతో తుఫానును నష్టాన్ని గణనీయంగా తగ్గించాం

"టెక్నాలజీ సాయంతో తుఫాను నష్టాన్ని గణనీయంగా తగ్గించాం. ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయగలిగాం. మొంథా తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.5,244 కోట్ల ఆస్తి నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశాం. ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో సేవలు అందించారు. ప్రభుత్వ యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేసింది. చీఫ్ సెక్రటరీ నుంచి క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది వరకూ తుఫానుపై ప్రజలను అప్రమత్తం చేశారు. విపత్తుపై ముందుగానే ప్రజలను హెచ్చరించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. నేను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేష్ లు ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయికి ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇచ్చి అప్రమత్తం చేశాం.

తరువాయి 3లో..



# సుస్థిర ప్రభుత్వంతోనే

# సుపరిపాలన, అభివృద్ధి

2వ పేజీ తరువాయి..

తుపాను వల్ల జరిగిన నష్టం తాలూకు ప్రాథమిక అంచనాలను కేంద్రానికి నివేదిక రూపంగా పంపించాం. "అని ముఖ్యమంత్రి తెలిపారు.





**కాశీబుగ్గ దుర్ఘటన అత్యంత బాధాకరం**

"శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచి వేసింది. తొక్కిసలాట ఘటనలో 9 మంది మరణించడం బాధను కలిగించింది. మొంథా తుపాను వల్ల ప్రాణనష్టం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నాం. కానీ కొందరు ప్రైవేటు వ్యక్తుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఆలయ నిర్వాహకుడు ముందుగానే సమాచారం ఇచ్చి ఉంటే పోలీసులు పటిష్ట చర్యలు తీసుకునేవారు. తొక్కిసలాటకు కారణమైన వారిని కస్టడీలోకి తీసుకొని విచారిస్తాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం" అని సీఎం అన్నారు. ప్రజావేదిక సభ ఆరంభం అవుతూనే ఈ ఘటనపై రెండు నిముషాలు మౌనం పాటించాలని ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా బహిరంగ సభకు హాజరైన ప్రజలంతా మృతులకు సంతాపంగా లేచి నిల్చుని మౌనం పాటించారు.



**ఫేక్ పార్టీతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

"అభివృద్ధి ,సంక్షేమంలో రాష్ట్రం ముందుకు వెళ్తుంటే ఫేక్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది. వారి జీవితమే ఫేక్. మనం పులివెందులకు కూడా నీరిస్తే వారు గొడ్డలి వేటుతో రక్తపాతం సృష్టించారు. నాడు సొంత బాబాయిని గొడ్డలితో చంపి సీఎంగా ఉన్న నాపై నేరం నెట్టేశారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారు. అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు అర్హత ఉందా.? అసలు వారికి రాజకీయ పార్టీగా ఉండే అర్హత ఉందా.? రాయలసీమ ఫ్యాక్షన్ ను, హైదరాబాద్ లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచి వేశాను. అందుకే అలిపిరిలో నాపై క్లైమోర్ మైన్స్ పేల్చారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. కర్నూలులో బస్సు ప్రమాదం జరిగినా నీచంగా శవ రాజకీయం చేశారు. బైక్ పై వెళ్లిన వ్యక్తి బెల్ట్ షాపులో కల్తీ మద్యం తాగడం వల్లనే ప్రమాదం జరిగిందని సాక్షి పేపర్, చానల్లో ప్రచారం చేశారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారు. ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ల అంశంపై కేంద్రానికి త్వరలో ఓ లేఖ రాస్తాను. ఇలాంటి ఫేక్ వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుంటే ప్రతీ రోజూ చెప్పుకోవాలా అని సీఎం ప్రశ్నించారు. మరో ఘటనలో రెండు కులాల మధ్య వివాదంగా మార్చి విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. వివేకా హత్య ఘటనలో ఏమరుపాటుకు గురయ్యాం. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారు"అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుంది**

"పదేళ్ల క్రితం జరిగిన చిత్తూరు మాజీ మేయర్ దంపతుల మర్డర్ కేసులో 5 గురికి ఉరిశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. న్యాయం జరగడానికి ఆలస్యం అయినా.. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుంది అన్న దానికి ఈ తీర్పు అతిపెద్ద ఉదాహరణ. రాష్ట్రంలో ఏ వ్యక్తి తప్పు చేసినా ప్రభుత్వ నిఘా నుంచి తప్పించుకోలేరు. ఆడబిడ్డలపై అత్యాచారాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుంది. అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయి. ఇకపై ఏమాత్రం ఉపేక్షించేది లేదు. అన్నిటినీ బయట పెడతాం. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నాం. ఎన్డీఏ ప్రభుత్వంపై నమ్మకంతోనే గూగుల్ సంస్థ విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో డేటా సెంటర్ పెడుతోంది. విశాఖలో జరగబోయే సదస్సుతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయి. గతంలో టీడీపీ ప్రభుత్వంపై విశ్వాసంతోనే కియా పరిశ్రమ కూడా అనంతపురం జిల్లాకు వచ్చింది. రాయలసీమను ఎవరూ బాగు చేయలేరని అందరూ ఆశలు వదిలిపెట్టారు. కానీ సీమను రతనాల సీమగా మార్చి చూపించాం. రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ప్రవేశపెట్టాం. ఆనాడు అనంతపురం జిల్లాలో ఒక్క పచ్చని చెట్టు కనపడేది కాదు. ఇప్పుడు ప్రతి చెరువు కళకళలాడుతోంది. పులివెందులకు కూడా నీరు ఇవ్వలేకపోయిన వ్యక్తులు రాజకీయ లబ్ధికోసం విమర్శలు చేస్తున్నారు." అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తి**

"పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. గతంలో సత్యసాయి బాబా అనంతపురం జిల్లాకు నీటి సరఫరా విషయంలో నా దగ్గర మాట తీసుకున్నారు. పుట్టపర్తి చుట్టుపక్కల గ్రామాల్లో నీటి సమస్య తీర్చేందుకు ప్రాజెక్టులు నేను కట్టిస్తాను...వాటి నిర్వహణ బాధ్యత తీసుకోవాలని సత్యసాయి బాబా నన్ను కోరారు. ఎల్ అండ్ టీ ద్వారా ఆ పనులు చేయించాను. కానీ గత పాలకులు వాటిని నిలిపి వేశారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాలను 13 నుంచి 23వ తేదీ వరకూ నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, సవిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్ లతో కమిటీ వేశాం. సత్యసాయి ట్రస్టుతో కలిసి మంత్రుల కమిటీ శతజయంతి ఉత్సవాలను పర్యవేక్షిస్తుంది. అలాగే అభివృద్ధి పనులతో కదిరి నియోజకవర్గ స్వరూపాన్నే మారుస్తున్నాం. కదిరి శ్రీ లక్ష్మీ నర్సింహ క్షేత్రంలో మాఢ వీధుల అభివృద్ధితో పాటు దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి దివ్య క్షేత్రంగా మార్చుతాం." అని ముఖ్యమంత్రి అన్నారు. అనంతరం ప్రజావేదిక సభలో పీ4 కార్యక్రమానికి సంబంధించి బంగారు కుటుంబాలను, మార్గదర్శులను సీఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్, ఎంపీ బీకే పార్థసారధి, మాజీ మంత్రి పరిటాల సునీత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## కాశీబుగ్గ విషాదం పట్ల ప్రభుత్వం తీవ్ర విచారం

# మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల ఆర్థిక సాయం

- **తీవ్రంగా గాయపడిన వారికి రూ.3 లక్షల సాయం**
- **ఘటన జరిగిన వెంటనే అందరినీ అప్రమత్తం చేశాం**
- **ఇకపై ప్రైవేటు వ్యక్తులు నిర్మించిన దేవాలయాలపై నిరంతర పర్యవేక్షణ**
- **పలాసలో విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్**
- **కాశీబుగ్గ ఆలయంలో తోపులాట జరిగిన ప్రాంతం పరిశీలన**
- **పలాస సీహెచ్ సీలో క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి లోకేష్**



**పలాస, నవంబర్ 1(ఎల్లో సింగం):** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి అనుకోకుండా పెద్దఎత్తున భక్తులు తరలిరావడం వల్ల తోపులాట జరిగిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దుర్ఘటన జరిగిన వెంటనే మంత్రి లోకేష్ హుటాహుటిన కాశీబుగ్గకు బయలుదేరారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనితతో కలిసి ఆలయంలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఘటన జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలాసలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్యాన్ని, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలాస సీహెచ్ సీ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఈ రోజు కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద చాలా బాధాకరమైన ఘటన జరిగింది. ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్దఎత్తున ఆలయానికి వెళ్లారు. అక్కడ ఆలయ ప్రవేశమార్గం వద్ద తోపులాట జరిగి 9 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 16 మంది గాయపడ్డారు. ముగ్గురిని స్పెషాలిటీ కేర్ కోసం శ్రీకాకుళం జేమ్స్ ఆసుపత్రికి ప్రభుత్వం తరలించడం జరిగింది. 94 ఏళ్ల భక్తుడు పాండా ప్రజల కోసం సొంత ఖర్చుతో వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈ రోజు ఇక్కడకు వచ్చిన చాలా మంది భక్తులు మొదటిసారి వచ్చినవారు. కేవలం 10శాతం మందే రెండు, మూడోసారి వచ్చారు.

### అనుకోకుండా పెద్దఎత్తున భక్తులు తరలిరావడం వల్ల తోపులాట జరిగింది

ఈ దేవాలయాన్ని గత నాలుగైదేళ్లు నిర్మిస్తూ వచ్చి నాలుగు నెలల క్రితం ప్రతిష్ట చేశారు. ఇక్కడ స్థానికంగా ఉన్న అధికారులు, పోలీసులకు ఇంతమంది భక్తులు తరలివస్తారని తెలియలేదు. గతంలో తాము వచ్చినప్పుడు ఎలాంటి రద్దీ లేకుండా దర్శనం చేసుకుని వెళ్లేవాళ్లమని రెండోసారి వచ్చిన భక్తులు తెలిపారు. ఈ సారి ఎప్పుడూ లేని విధంగా పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారని చెప్పారు. అక్కడ పైకి వెళ్లేటప్పుడు రెండు మార్గాలు ఉంటాయి. ఒకటి వెళ్లేందుకు, మరొకటి వచ్చేందుకు. దేవాలయంలో ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దర్శనం ఏర్పాటుచేశారు. తర్వాత మూడు నాలుగు గంటలు విరామం ఇచ్చారు. తర్వాత సాయంత్రం దర్శనం ఏర్పాటుచేశారు. ఉదయం వెళ్లిన భక్తులు ఉదయం 11.30 ప్రాంతంలో ఎంట్రీ మార్గంలో వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయం మూసివేస్తారు కనుక ఎంట్రీ మార్గం మూసివేయడం జరిగింది. లోపల ఉన్న భక్తులు దర్శించుకుని బయటకు వస్తున్నారు. బయట ఉన్న వారు మళ్లీ సాయంత్రం వరకు వేచి ఉండాలనే ఉద్దేశంతో కొంతమంది లోపలికి వెళ్లి దర్శనం చేసుకోవాలని భావించారు. ఒకే మార్గం ఉంది కనుక అక్కడ తోపులాట జరిగింది. పై మెట్లలో ఉన్నవారు ఒక్కొక్కరు కిందవరకూ పడుతూ వచ్చారు.



### ఘటన జరిగిన వెంటనే అందరినీ అప్రమత్తం చేశాం

బ్యారికేడింగ్ చేశారు. అయితే బ్యారికేడింగ్ ఫౌండేషన్ రెండున్నర అంగుళాలు మాత్రమే చేశారు. ఎక్కువ మంది భక్తులు వచ్చినప్పుడు కనీసం ఆరు అంగుళాలు వేస్తారు. ఇది చేయలేక పోయారు. ఒక సైడ్ లో అయితే బ్యారికేడింగ్ తర్వాత డైరెక్ట్ సిమెంటే ఉంది. అటువైపు పడిన వారు చాలా ఇబ్బంది పడ్డారు. కొంతమంది చనిపోవడం కూడా జరిగింది. నాకు సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే శిరీషకి ఫోన్ చేశాను. వెంటనే ఆమె బయలుదేరారు. తర్వాత మంత్రి అచ్చెన్నాయుడుకి ఫోన్ చేశాను. అధికారులతో మాట్లాడాను. అందరూ యుద్ధప్రాతిపదికిన ప్రాంగణానికి వచ్చి సీరియస్ గా ఉన్నవారిని శ్రీకాకుళానికి తరలించారు. గాయపడిన వారిని పలాస ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేయడం జరిగింది.

### మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున ఆర్థిక సాయం

ఈ ఘటన జరిగినప్పుడు ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో ఉన్నారు. కదిరిలో ల్యాండ్ అయిన వెంటనే ఆయనతో మాట్లాడటం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకు కూడా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. సీఎం ఆదేశాల ప్రకారం చనిపోయిన ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది. తీవ్రంగా గాయపడిన వారికి రూ.3 లక్షలు అందించడం జరుగుతుంది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని కార్యాలయానికి తెలియజేశాం. ప్రధాని గారు కూడా చనిపోయిన వారి కుటుంబానికి రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50వేలు సాయం అందిస్తామని చెప్పారు. చనిపోయిన వారిలో ముగ్గురు తెలుగుదేశం పార్టీ సభ్యులు ఉన్నారు. మా ప్రమాద బీమా కార్యక్రమం ద్వారా వారికి పార్టీ నుంచి రూ.5 లక్షలు అందిస్తాం.

### ఇకపై ప్రైవేటు వ్యక్తులు నిర్మించిన దేవాలయాలపై నిరంతర పర్యవేక్షణ

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాలన్నింటి కార్యక్రమాలు, ముఖ్యమైన తేదీలు.. గతంలో ఎంత మంది భక్తులు వచ్చారు, రాబోయే రోజుల్లో ఎంతమంది భక్తులు వస్తారో ముందే వివరాలు సేకరించి, సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటుచేసి, క్రౌడ్ మానిటరింగ్ కు టెక్నాలజీ వినియోగించాలని సీఎం గారు కలెక్టర్లు, ఎస్పీలందరికీ ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖ కింద ఉన్న దేవాలయాలకు ఒక వ్యవస్థ ఉంటుంది. ప్రైవేటు వ్యక్తులు దేవాలయాలు నిర్మించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా ఎస్ వోపీ రూపొందించాలని ఆదేశించారు. దీనిని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటోంది. అనుకోకుండా ఘటన జరిగింది. ముఖ్యమంత్రి పర్యటన తర్వాత భవిష్యత్ కార్యాచరణపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకుంటుంది. పాండా 94 ఏళ్ల వ్యక్తి. సమాజంలో మంచి పేరున్న వ్యక్తి. ప్రజలకు దేవుడిని దగ్గర చేయాలనే ఆలోచనతో ఈ దేవాలయాన్ని నిర్మించారు. 12 ఎకరాల్లో రూ.15 నుంచి రూ.20 కోట్ల వరకు ఖర్చు చేశారు. దశల వారీగా దేవాలయాన్ని నిర్మించారు. వివరాలన్నీ సేకరించిన తర్వాత భవిష్యత్ కార్యాచరణను ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు. తక్షణమే చనిపోయిన వారి కుటుంబాలకు మట్టి ఖర్చులకు ప్రతి కుటుంబానికి రూ.10వేలు ప్రభుత్వ తరపున ఆర్థిక సాయం అందజేయజం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ వెంట మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష తదితరులు పాల్గొన్నారు.





## సీ.ఏం.చంద్రబాబు నాయుడు చేతులమీదుగా మెమోంటో తీసుకొన్న ముదినేపల్లి తాహసీల్దార్ ఎస్.లతీఫ్ ఫాషా



కైకలూరు: ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

సీ.ఏం.చంద్రబాబు నాయుడు చేతులమీదుగా మెమోంటో తీసుకొన్న ముదినేపల్లి తాహసీల్దార్ ఎస్.లతీఫ్ ఫాషా మొంతా తుఫాన్ వల్ల ముదినేపల్లి మండలం లో పునరుద్ధరణ పనులను మరియు పునరావాస కార్యక్రమాలు చేయడంలో మన మండలం లో అందరూప్రత్యేక అధికార సీ.ఈ.ఓ.మరియు జడ్.పీ. ఏలూరు జిల్లా వారి ఆధ్వర్యంలో మరియు అర్.ఐ.ఓ. ఇంటర్మీడియట్ విద్య ఏలూరు వారి ఆధ్వర్యంలో అధికారులు అందరూ మంచి కర్తవ్య నిర్వహణ చేసినందున, మరియు సదరు విషయం ప్రజలకు చేరువ చేసి ప్రభుత్వ అధికారుల కి సహాయ చర్యలలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలకు,ప్రజలకు ముదినేపల్లి మండల తహసీల్దారు ఎస్.లతీఫ్ ఫాషా ధన్యవాదాలు తెలియచేసారు.పలువురు శాఖాధికారులు,నాయకులు, తాహసీల్దారు యస్.లతీఫ్ ఫాషా కి శుభాకాంక్షలు తెలియచేసారు

సహకారాలు అందించిన ముదినేపల్లి మండల మీడియా మిత్రులకునా ధన్యవాదాలు .ముదినేపల్లి మండలంనకు ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ వారి చేతుల మీదుగా ఈ రోజున ఉదయం 9.00 గంటల సమయంలో మెమెంటో తీసుకొన్న సందర్భముగాఅందరూ అధికారులకు మరియు మీడియా మిత్రులకు,మోంధా తుఫాన్ సహాయాక

## ముఖ్యమంత్రి చే ప్రశంసా పత్రంను అందుకున్న తాహసిల్దార్ కె.జయ జయ రావు

**-జయ జయ రావు స్థానికంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నివాసి**

**-వృతి రీత్యా కోట మండలం తాహసిల్దార్**

సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం



గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రశంసా పత్రంను అందుకున్న కోట తాహసిల్దార్ కె.జయ జయ రావు ఈయన స్థానికంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట వాసి వృతి రీత్యా కోట మండలం తాహసిల్దార్ గా పని చేస్తున్నారు.మొంతా తుఫాన్ విధుల పట్ల అంకితభావంతో కృషి చేసినందుకే అవార్డు కు ఎంపిక కోట మొంతా తుఫాను సమయంలో సంసిద్ధత,సహాయక చర్యలలో అంకితభావం, నాయకత్వం,అవిశ్రాంతి కృషికి, ఇలాంటి సవాలు సమయాలలో పౌరుల భద్రత,శ్రేయస్సును నిర్ధారించడంలో తాహసిల్దార్ నిబద్ధత,సామర్థ్యం,కరుణకు గుర్తింపుగా ప్రజాసేవ యొక్క అత్యున్నత ప్రమాణాలకు ఉదాహరణగా ఈ ప్రశంసా పత్రం నిలుస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోట తాహసిల్దార్ కే.జయ జయ రావు యొక్క ఆదర్శప్రాయమైన సహకారానికి హృదయపూర్వక ప్రశంసలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. మొంతా తుఫాన్ లో విధులు పట్ల నిర్లక్ష్యం చేయకుండా కోట మండలంలో దైవాలదిబ్బ,దొరువు కట్ట,కొత్తపట్నం,గూడలి,వాకాడు బ్యారేజీ,సమస్యాత్మకమైన పలు గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ చేయడమే కాకుండా ఎప్పటికప్పుడు అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయడంలో అలుపెరగని పోరాటం చేయడంతో ప్రభుత్వం గుర్తించి గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు చేతుల మీదగా శనివారం విజయవాడ లో కోట తహసీల్దార్ కటారి.జయ జయ రావు ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈయన గతం లో అనేక ప్రశంసలు అందుకున్న ఘటనలు ఉన్నాయి

# అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవం

**-చిట్వేల్ ప్రాజెక్టు యూనియన్ మహాసభలో కొత్త నాయకత్వం ఎన్నిక**

**-గౌరవ వేతనాలు, హక్కులపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సీఐటీయూ**

చిట్వేల్, నవంబర్ 1 (ఎల్లో సింగం ప్రతినిధి):

రైల్వే కోడూరు నియోజకవర్గం పరిధిలోని చిట్వేల్ మండలంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యూనియన్ తరపున చిట్వేల్ ప్రాజెక్టు మహాసభ శనివారం నాడు స్థానిక అంగన్‌వాడీ కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభలో పాత కమిటీ రద్దయి, తదుపరి కాలానికి కొత్త ప్రాజెక్టు కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

**సమస్యలపై చర్చ – తీర్మానాలు:**

ఈ సమావేశానికి సీఐటీయూ మండల నాయకులు, జిల్లా ప్రతినిధులు హాజరై అంగన్‌వాడీ మహిళా కార్మికుల సమస్యలు, హక్కులపై విస్తృతంగా చర్చించారు. వర్కర్ల సమస్యలు,గౌరవ వేతనాల పెంపు, మరియు ప్రభుత్వ గుర్తింపు అంశాలపై కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

**సీఐటీయూ డిమాండ్:**

ఈ సందర్భంగా మాట్లాడిన సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది గ్రామీణ శిశు అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లకు తక్షణమే సరైన వేతనం, రిటైర్మెంట్ ప్రయోజనాలు, మరియు ఆరోగ్య భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు.

**చిట్వేల్ ప్రాజెక్టు నూతన కమిటీ వివరాలు:**

తదుపరి కాలానికి ఎన్నికైన చిట్వేల్ ప్రాజెక్టు నూతన కమిటీ సభ్యులు వీరు:అధ్యక్షురాలు: అన్నపూర్ణమ్మ ప్రధాన కార్యదర్శి: వసంతకోశాధికారి: ఉమా



వర్కింగ్ ప్రెసిడెంట్:సుధామణి సహాయ కార్యదర్శి: సుజాతఈ కార్యక్రమంలో మండలంలోనిఅంగన్‌వాడీవర్కర్లు,హెల్పర్లుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సీఐటీయూ నాయకులు కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆందోళన వద్దు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం : ఆళ్ళ

## సింగన్నగూడెంలో మొంతా తుఫానుకు నష్టపోయిన మినుము పంటను పరిశీలించిన ప్రజా ప్రతినిధులు,రైతు నాయకులు...

బాపులపాడు, ఎల్లో సింగం

మొంతా తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెంద వద్దని కూటమి ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో, గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో బాపులపాడు మండలం, రంగన్నగూడెం, సింగన్నగూడెం గ్రామాల్లో మొంతా తుఫాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన మినుము రైతుల పొలాలను శనివారం ఉదయం నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రంగన్నగూడెం సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, ఉప సర్పంచ్ బెజవాడ



వెంకట కృష్ణారావు, గ్రామ టి.డి.పి. అధ్యక్షులు పలగాని వీరాంజనేయులు తదితరులతో కలిసి పరిశీలించి నష్టపోయిన మినుము రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ మొంతా తుఫాను రైతులకు పెద్ద ఎత్తున నష్టం కలిగించిందన్నారు.తుఫాను రైతులకు పెద్ద ఎత్తున నష్టం కలిగించిందన్నారు. తుఫాను రైతులకు పెద్ద ఎత్తున నష్టం కలిగించిందన్నారు.బాపులపాడు మండలంలో 1500 ఎకరాల్లో మినప పంట, 5000 ఎకరాల్లో వరి పంట తీవ్రంగా నష్టపోయినట్లు ప్రాథమిక అంచనాలు తెలుపుతున్నాయని, ప్రస్తుతం వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటను అంచనా వేస్తున్నారని, రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాలు, బ్యాంకు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు నకళ్ళను త్వరగా



అధికారులకు సమర్పించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మొంతా తుఫాను వలన మినుము పంట పూర్తిగా తడిసి మొక్కలు వచ్చాయని, వరి పంటకు గాలి వలన పడిపోయి గింజ పాలుపోసుకునే దశలో ఉండటం వలన గింజలు రాకుండా తప్పలు ఏర్పడే ప్రమాదం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కూటమి ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవటానికి అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతులు ఈతాకుల ప్రసాద్, కాగిత మల్లేశ్వరరావు, బత్తిన గంగాధరరావు, మరీదు శ్రీనివాసరావు, పల్లగాని రంగారావు, సంకుల కొండయ్య, దేవరపల్లి మోషే, కొలుసు సాంబశివరావు, ఆళ్ళ బసంత్, పంచాయితీ కార్యదర్శి పి. కృష్ణకాంత్, ఉద్యానవన శాఖ అసిస్టెంట్ వి. లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకాభివృద్ధికి కృషి : మంత్రి

**సీతంపేట నవంబర్01(ఎల్లోసింగం)**

మన్యం జిల్లాలో గల ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటకఅభివృద్ధికి కృషి చేస్తామని, అందుకు కూటమి ప్రభుత్వంముందడుగు వేస్తుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రిజి.సంధ్యారాణి అన్నారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ వద్ద హార్ట్ హెయిర్ బెలూన్ ప్రారంభించారు. అంతకు ముందు మెట్టుగూడ జలపాతాన్ని సందర్శించిఫొటోస్ సెషన్ ప్రారంభించారు అక్కడే మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.అక్కడి నుంచి పార్క్ వరకు సాగిన బైక్ ర్యాలీని జెండా ఊపిప్రారంభించారు. సీతంపేట బస్టాండ్ నుంచి పార్కు వరకు జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరంఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ వద్ద ఫుడ్ కోర్ట్ను ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ అరకుపార్లమెంట్లో అల్లూరి, మన్యం జిల్లాల పర్యాటక అరకుపార్లమెంట్లో అల్లూరి, మన్యం జిల్లాల పర్యాటకప్రాంతాలనుమరింతఅభివృద్ధిచేస్తా



మన్నారు.గిరిజన సాంప్రదాయాలు, ఆచారాల ప్రకారం పర్యాటక ప్రాంతాలు, జలపాతాలు అభివృద్ధిచేస్తామని అన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికిపరుగులు తీయిస్తుందన్నారు. తద్వారా గిరిజన యువతకు ఉపాధి. అవకాశాలు ఉంటాయని చెప్పారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంరాష్ట్రంలో 16వేల టీచర్, 6వేలు కానిస్టేబుల్ పోస్టులు భర్తీచేసిందన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సువంటి సంక్షేమపథకాలుప్రవేశపెట్టిందనివివరించారు.అనంతరం బిర్సాముండా 150 జయంతి సందర్భంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రిమాట్లాడుతూ బిర్సా ముండా జయంతిని జిల్లాలో తొలిసారిగా జరుపుకోవడం ఒక కొత్త చరిత్ర అని అభివర్ణించారు. జాతి కోసం,బైకు ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి సంధ్యారాణిప్రజల కోసం,పేదవాళ్ల కోసం ఆయన ఎంతో కష్టపడి గిరిజనజాతిని అంతరించకుండాచేసిన మహానుభావుడు బిరముండా అనికొనియాడారు. మనం పుట్టినదేశాన్ని, మాతృభాషను,జాతినిగౌరవించుకోవాలని, విషయంగానే ఆగిరిజన జాతినిబిర్సా ముండాలాంటినాయకులను గౌరవిం



చుకోవాల్సినఅవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణమాట్లాడుతూ గిరిజనులు అడవుల్లో ఉన్నప్పటికీ కూడా ఇవాళ మంచివిద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాలు అన్నీ కూడా లభించేలా ప్రభుత్వంఆలోచన చేస్తుందన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురునాయకులు, అధికారులు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి బిర్సాముండా వారసత్వాన్నిగౌరవించాల్సిన ఆవశ్యకతను చెప్పారు.ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, జెసియశ్వంత్ కుమార్ రెడ్డి, పాలకొండఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, సబ్ కలెకక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, ఎఎంసి చైర్మన్సంధ్యారాణి, పాలకొండ నియోజకవర్గటిడిపి ఇన్చార్జి పడాల భూదేవి, ఎపిఒగణేష్, డిడి అన్నదొర, ఇఇ రమాదేవి,డిప్యూటీ డిఇఇ రామ్మోహన్ రావు, డిఇనాగభూషణం, సీతంపేట, భామిని,పాలకొండ మండలాలు టిడిపి అధ్యక్షులురవి నాయుడు రామినాయుడు, ఐటిడిపి కో ఆర్డినేటర్ ఇమరక పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులకు1000కోట్ల నష్టపరిహార చెక్కులు

**-ముఖ్యఅతిథిగా హాజరై అందజేసిన రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**-నిర్వాసితుల పక్షాన నిలిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**-ప్రధానమంత్రి ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఫోటోలకు పాలాభిషేకం**

**ఏలూరు జిల్లా ఎల్లో సింగం స్టాఫ్ రిపోర్టర్**

వేలేరుపాడు మండలంలో పోలవరం నిర్వాసితుల కోసం ప్రభుత్వం అందించిన రూ.1000 కోట్ల నష్టపరిహారం చెక్కులను లబ్ధిదారులకు ముఖ్యఅతిథిగా హాజరై అందజేసిన రాష్ట్ర నీటి పారుదల శాఖ



మంత్రి నిమ్మల రామానాయుడు .ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి ని, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం భూదేవిపేటలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, వేలేరుపాడు జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సభా ప్రాంగణానికి చేరుకున్నారు.ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, వేలేరుపాడు జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సభా ప్రాంగణానికి చేరుకున్నారు.తరువాత లబ్ధిదారులకు పరిహారం చెక్కులను మంత్రి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతు నిర్వాసితుల పక్షాన నిలిచిన



ప్రభుత్వం ఇదే కూటమి ప్రభుత్వం. గత ప్రభుత్వం ప్రజల గోడును పట్టించుకోలేదు. ఇప్పటి ప్రభుత్వం మాత్రమే ప్రజల కష్టాలను అర్థం చేసుకొని, వారికి రావాల్సిన పరిహారాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తోంది,అన్నారు.రాబోయే రోజుల్లో కూడా నిర్వాసితుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని,ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, జెడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్, జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, తోట రవి, మునిశెట్టి యుగంధర్, మెట్ట బుచ్చిరాజు జిల్లా కలెక్టర్, జేసీ, ఆర్ అండ్ ఆర్ కమిషనర్, భూసేకరణ అధికారులు, ఎస్డీసీలు, ఆర్డీవో, ఎమ్మార్వో తదితర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన్యం ఉత్పత్తులను ప్రోత్సహించాలి

## మన్యం కేఫ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర..






**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

పార్వతీపురం మన్యం జిల్లాలో పండించే ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు.శనివారం స్థానిక ఐటిడిఎ పెట్రోల్ బంక్ వద్ద జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సమాఖ్య సంఘం ఏర్పాటు చేసిన కేఫ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన్యం ఉత్పత్తులు నాణ్యమైనవని అన్నారు. మన్యం కేఫ్ ద్వారా స్థానిక గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని, స్థానిక పంటలు, ఆహార పదార్థాలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి సుధారాణి, కొప్పల వెలమ డైరెక్టర్ గొట్టపు వెంకట నాయుడు, గిరిజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# సీనియర్ జర్నలిస్ట్ కిల్లాన మృతి !

## శ్రీకాకుళంలో నేడు అంత్యక్రియలు

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**



ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత కిల్లాన మోహన్ బాబు శుక్రవారం రాత్రి విశాఖపట్నంలో కన్ను మూసారు. బొబ్బిలి రాజా కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్ గా సుదీర్ఘ కాలంగా పనిచేసారు. ప్రముఖ దినపత్రికలు ఈనాడు,ఆంధ్రభూమిలో పాత్రికేయునిగా పనిచేసారు. రాష్ట్ర రాజకీయాలు సహితం విశ్లేషణ చేసేవారు. జర్నలిజంలో ఎందరో శిష్యులను తయారుచేశారు. ఈనాడు లో అధ్యతిక కాలమ్ అంతర్యామిలో ఎన్నో వ్యాసాలు రాశారు. కథలు, కవితలు రాసి వారి ప్రతిభను ప్రదర్శించారు. ఇద్దరు కుమారుల్లో ఒకరు విశాఖపట్నం లో ప్రొఫెసర్ గా పనిచేస్తుండగా చిన్న కొడుకు అమెరికా లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. ఆదివారం మోహనబాబు స్వగ్రామం అయినా శ్రీకాకుళం పట్టణం మున్సాఫ్ పేటలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు...

# కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ముగ్దులై టీడీపీ లోకి చేరాం..

**-వైసీపీకి చెందిన 150 కుటుంబాలు టీడీపీ లో చేరిక**

**-సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకా లను చూసి మేమంతా ఆనందం వ్యక్తం చేస్తున్నామని బలిజిపేట మండలం నారా యణపురం గ్రామ ప్రజలు అన్నారు. శనివా రం నారాయణపురం గ్రామానికి చెందిన వైసీపీ మాజీ ఎంపీటీసీ మజ్జి శ్రీరామ్మూర్తినా యుడు, మాజీ ఎంపీటీసీ మజ్జి అజయ్ కు మార్, కంఠమనాయుడు వీళ్లతో పాటు 150 కుటుంబాలు, అరుకు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రామ్మోహన్ రావు ( రవి మాస్టర్) ఆధ్వర్యంలో శనివారం టీడీపీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభు త్వం పని చేస్తుందని, ఆ దిశగా ప్రతి గ్రామా నికి మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించడం జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారికి టీడీపీ ఎప్పుడూ గుర్తింపు ని స్తుందని, మీ అందరికీ సముచిత స్థానాలు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ సమర్థవంతంగా కూటమి ప్రభుత్వం అమలు చేయడం ఆనందంగా ఉందని, ఇటువంటి అభివృద్ధి గతంలో మేము ఎప్పుడు చూడలేదని అన్నారు. పార్వతీపురం నియోజవర్గంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చేస్తున్న అభివృద్ధి పనులు ఎంతో సంతోషదాయకమని, ఆయన చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీ లోకి మేమంతా చేరామన్నారు. ఆయన బాటలో నడుచుకొని మేమంతా మా గ్రామ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారంతా ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు మండల పాపినాయుడు, నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు...

## పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
బొబ్బిలి నియోజకవర్గంలో పొద్దున్న నుంచే టీడీపీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది కలిసి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే బేబినాయన శనివారం బాడంగి మండలం బొత్సవానివలస గ్రామంలో టీడీపీ నాయకు లు, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదా రులకు పింఛన్లను అందజేశారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడు తూ, కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా ఇప్పటివరకూ ఎటువంటి ఆలస్యం చేయకుండా ఒకటవ తారీఖున పేదలకు, వృద్ధులకు ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్ల ను సకాలంలో అందిస్తుందని అన్నారు, రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పు డు అండగా ఉంటుందని ఎమ్మెల్యే బేబినా యన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాడంగి మండలం టీడీపీ అధ్యక్షులు తెంటు రవిబా బు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, పీఏసీఎస్ చైర్మన్ లచ్చుపతుల సత్యం, సర్పంచ్ అప్పారావు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ ,ఎంపీటీసీ శ్రీలక్ష్మి , మాజీ సర్పంచ్ బొత్స ఆదినారాయణ, మాజీ సర్పంచ్ చిం తల శ్రీరాములు, పారాది ఆనకట్ట చైర్మన్ సత్తిబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



తుడా (ఎల్లో సింగం)
లి తుడా కార్యాలయంలో గౌరవప్రదంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో తుడా చైర్మన్, తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. మహానేత అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో కలిసి రాష్ట్ర అభివృద్ధి పట్ల తమ కృతనిశ్చయాన్ని వ్యక్తపరుస్తూ, సమగ్ర అభివృద్ధి దిశగా కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరం...

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరం అని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. పార్వతీ పురం మండలం చినమరికి గ్రామంలో ఎన్టీ ఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే బోనెల విజ య్ చంద్ర లబ్దిదారులకు శనివారం పంపిణీ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లాగ్రామీణఅభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారాణి,అదికారులు, టీడీపీ నాయకులతో కలిసి లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి న ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పెన్షన్ దార్లను కలిసి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ మొత్తాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విదంగా పెద్దమొత్తంలో పెన్షన్లు అందచేస్తోందని తెలిపారు. ప్రతీ నెలా ఒకటో తేదీన అధికారులు ఇంటివద్దకే వచ్చి పెన్షన్లు అం దించడం లో దేశంలో మొదటిసారి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభు త్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్దులు, వికలాంగులు, కిడ్నీ బాధితులు, వితంతువులకు కొండంత భరోసానిస్తున్నా యని వెల్లడించారు. ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేన ని, సమాజంలో ప్రతీఒక్కరు ఎదగాలని నిరంతరం తపన పడుతుంటారని తెలిపా రు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...



## మేధా దక్షిణామూర్తి పీఠం జిల్లాకు గర్వకారణం ...

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
మేథా దక్షిణామూర్తి పీఠం జిల్లాకే గర్వకార ణమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనేల విజ య్ చంద్ర అన్నారు. శనివారం మురపాక కాళీ దాసు స్వామి ఆధ్వర్యంలో సర్వమం గళ పీఠం లో జరుగుతున్న శ్రీ మేథా దక్షిణా మూర్తి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొ న్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పరమశివుని ఆది అవతారమైన మేథా దక్షిణామూర్తి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఉత్తరాంధ్ర లోనే మొదటిసారని, దక్షిణామూర్తి అనుగ్ర హంతో జిల్లాలోని ప్రజలు మేధాసంపత్తులై విజ్ఞానంతో వ్యవహరించి జీవితాలను సు సంపన్నం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ముందుగా ఆలయ నిర్వాహకులు కాళిదా సు స్వామి వైదిక ఆచారాల ప్రకారం ఎమ్మె ల్యే బోనెల విజయ్ చంద్ర కు స్వాగతం పలి కి ఆహ్వానించారు. అనంతరం జరిగిన ప్రత్యే క పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ పలు గ్రామంలో తుఫాన్ ప్రభావిత పంటల పరిశీలన



నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ మండల పర్యటనలో భాగంగా చందాపురం కేతవీరునిపాడు గ్రామాలను సందర్శించారు. ఇటీవల తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురవడం వలన పలు పంటలు దెబ్బతినడంతో రైతులతో వారు సంభాషించారు.ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం ప్రజాప్రతినిధులు అధికారులు, కూటమినేతలతో కలిసి తుఫాన్ ప్రభావిత పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ, రైతుల కష్టాలను ప్రభుత్వం గమనించిందని, కేంద్రం రాష్ట్ర స్థాయిలో నష్టపరిహారం అందించే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని, పంటల అంచనా నివేదికలను వెంటనే సిద్ధం చేసి పైస్థాయికి పంపాలని అధికారులను ఆదేశించారు.అధికారులు ఈ సందర్భంగా పంట నష్టాలపై వివరాలు సేకరించి నివేదిక సిద్ధం చేశారు. నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, వివిధ హోదాల డైరెక్టర్లు,కూటమినేతలు, రైతు సంఘాల ప్రతినిధులు,గ్రామ పెద్దలు ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే .....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

కార్తీక మాసం శుద్ధ ఏకాదశి సందర్భంగా బొబ్బిలి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించి, స్వామివారిని ఎమ్మెల్యే బేబినాయన దర్శించుకున్నారు.ఈ మేరకు కార్తీకమాసంలో ఎంతో విశేషమై న శుద్ధ ఏకాదశి రోజున భక్తులు మిక్కిలి భక్తితో బొబ్బిలి శ్రీ వేణుగోపాలస్వామి వారి ని దర్శించుకుంటారు.ప్రతియేటా భక్తుల సౌకర్యార్ధం వ్యవస్థాపక ధర్మకర్తలు మరి యు ఎమ్మెల్యే బేబినాయన ప్రత్యేక ఏర్పా ట్లు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా గత రెండు రోజులుగా తమ సిబ్బందితో అన్ని ఏర్పాట్లను చేయిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షించారు. ఆలయంలో ఏర్పాట్లను స్వయంగా పర్యవే క్షించి, ఒక సామాన్యుడి వలె క్యూలైన్ లో నిలబడి స్వామివారి దర్శనం చేసుకున్నా రు.అదే సమయంలో ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన బొబ్బిలి ఆర్డీవో జె .వి ఎస్.ఎ స్. రామ్మోహన్ రావు, తహసీల్దార్ ఎం.శ్రీను ల తో ఎమ్మెల్యే బేబినాయన ప్రజల దర్శనాలు గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే, బందోబస్తు ఏర్పాట్లను గురించి పట్టణ సీఐ కటకం సతీష్ కుమార్, ఎస్ఐ జ్ఞానప్రసాద్ లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

## భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు పొట్టిశ్రీరాములు ప్రాణ త్యాగమే...

### కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

భాషా ప్రయుక్త రాష్ట్రం ప్రత్యేకించి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అమరజీవి పొట్టి శ్రీరాముల ఆత్మ బలిదానం ద్వారానే సాధ్యమయిందని కారుణ్య ఫౌండేషన్ చైర్మ న్ జె సి రాజు అన్నారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావనకు ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పోరాట పటిమను, త్యాగ నిరతిని , స్మరించుకుంటూ ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి 58 రోజులు నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిపెట్టిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని అన్నారు.ఆయన పట్టుదల, దేశభక్తి, త్యాగ నిరతి నేటి పాల కులకు,యువతకు ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో జి సిహెచ్ జి శర్మ, ఎన్ రమే ష్, కె రామకృష్ణ ,ఏ చిన్నారావు,రాజు, యు గంధర్, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోనిష్ ఇషాన్ జన్మదినోత్సవం..!

### 'స్వాస్"సేవా సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం..!





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

స్వాస్ సేవా సంఘం కార్యదర్శి పి, అప్పల నాయుడు,కమల దంపతుల యొక్క కుమా రుడు మోనిష్ ఇషాన్ జన్మదిన సందర్భం గా విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలం పతివాడపేట గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.విజయనగరం ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో దాతల వద్ద నుంచి 18 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.ఈ సందర్భంగా సంస్థ కార్యద ర్శి పి కమల్ నాయుడు(పండు) మాట్లాడు తూ తన కుమారుని జన్మదినం సందర్భంగా ఏదైనా మంచి కార్యక్రమం చేయాలని ఆలో చించి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.రక్తదానం వల్ల అనేకమందికి రక్తం ఉపయోగపడుతుంది కావున ఈ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలి పారు.స్వచ్ఛందంగా వచ్చి రక్తదానాన్ని చేసి నటువంటి దాతలకు ధన్యవాదాలు తెలిపా రు.ఈ కార్యక్రమానికి సహకరించిన సంఘ సభ్యులకు,కుటుంబ సభ్యులకు, స్నేహితు లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## " ప్రజల సేవలో కూటమి ప్రభుత్వం "



ఎల్లో సింగం

ప్రజల సేవలో కూటమి ప్రభుత్వం ఉందని ఎండి హల్లి సర్పంచ్ సుధాకర్ అన్నారు ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ ఆలూరు తాలూకా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకుఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎం డి హల్లి గ్రామ టీడీపీ కూటమి నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు హొళగుంద మండల పరిధిలోని ఎండి హల్లి గ్రామం నందు టీడీపీ యువ నాయకులు, ఎండి హల్లి సర్పంచ్ జీకే సుధాకర్, లక్ష్మన్న, గదిలింగ, వీరేష్ స్వామి, తయన్న గ్రామంలో తిరిగి అందించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్దులకు ,వితంతువులకు, వికలాంగులకు మరియు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వాళ్లకు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా గ్రామలలో ఇంటి వద్దనే పింఛన్ అందిస్తున్నారు,మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మేధ శక్తితో పెట్టుబడులు వస్తున్నాయి అన్నారు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ,రాష్ట్రానికి ఆదాయం తో అభివృద్ధి సంక్షేమం అందిస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమములో కూటమి నాయకులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కోతకు గురైన కాలువ గట్టును పరిశీలించిన ఎమ్మెల్యే



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ముంథా తుపాను కారణంగా ఈమధ్య కురుసిన వర్షాలకు గాను మల్లినాయుడు చెరువు నుండి వచ్చే సర్ఫస్ నీరు వలన బొత్సవానివలస గ్రామం వద్ద కాలువగట్టు కోతకి గురైన విషయం ఎమ్మెల్యే బేబినాయ న దృష్టికి రావడంతో శనివారం ఆ ప్రాంతా న్ని సందర్శించారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి, వర్షం తీవ్రత తగ్గిన తరువాత వీలైనంత త్వరగా అక్కడ రిట ర్నింగ్ వాల్ ని నిర్మించి, రాబోయే రోజుల్లో అధిక వర్ష ప్రభావం ఉన్నా కూడా, ఆ గట్టు ఒడ్డున్న నివసిస్తున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని సూచించా రు. ఎమ్మెల్యే బేబినాయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఎన్ కొత్తపల్లి పంచాయతీ లో లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది.



కుప్పం, నవంబర్ 01/మైత్రి డిజిటల్ మీడియా

ఎన్టీఆర్ భరోసా పింఛన్ కేవలం ఒక ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, విధవలు, వికలాంగులు వంటి అర్హులైన వర్గాల పట్ల చూపుతున్న సానుభూతి మరియు సంక్షేమానికి నిదర్శనం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి కష్టాలను గుర్తించి, ప్రజల పక్కన నిలబడతుందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని భరోసా ఇచ్చారు.తదుపరి, స్థానిక ప్రజల సమస్యలను, గ్రామ అభివృద్ధి అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న లాభాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ కొత్తపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# చంద్రన్న పాలనలో దేశంలోని మొదటి స్థానం కైవసం చేసుకున్న పెన్షన్ కార్యక్రమం

## ప్రతి నెలా పండగలా పింఛన్ల పంపిణీ



**తిరుపతి (ఎల్లో సింగం)**

తిరుపతినియోజకవర్గంలోని10,11,14,15,13 డివిజన్ లో పింఛన్ల పంపిణీ సందర్భంగా గొల్ల నరసింహా యాదవ్ ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్‌లి 10,11,14,15,13 డివిజన్ లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశాంరాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా రూ.2700 కోట్లు, ఏడాదికి 32 వేల కోట్లు పింఛన్ల పంపిణీ జరుగుతోంది దేశంలోనే ఇదే అత్యదికం. రూ.8000 కోట్లు ఖర్చు పెడుతున్న తెలంగాణ రెండో స్థానంలో ఉంది. ఆ రాష్ట్రంలో పింఛన్ రూ.2016 మాత్రమే పెద్దరాష్ట్రమైన మహారాష్ట్ర రూ.1000 వంతున అందజేస్తూ ఏడాదికి రూ.3841 కోట్లు మాత్రమే ఖర్చుపెడుతోంది తమిళనాడులో రూ.1000, గుజరాత్ లో రూ.750 చొప్పున పింఛన్ అందిస్తున్నారు. గుజరాత్ పింఛన్ల బడ్జెట్ రూ.1352 కోట్లు మాత్రమే గుజరాత్ తో పోలిస్తే ఏపీలో ఏడాదికి రూ.31 వేల కోట్లు అధికంగా పింఛన్ ఇస్తున్నాం కర్ణాటకలో పింఛన్ రూ.600. ఏడాది బడ్జెట్ రూ.3780 కోట్లు బీహార్ లో నెలకు రూ.400 చొప్పున పింఛన్ ఇస్తుండగా, ఏడాదికి రూ.4365 కోట్లు ఖర్చు,ఏపీలో 67 లక్షల 71 మందికి ప్రతి నెలా పింఛన్ పంపిణీ జరుగుతోంది వృద్ధులు, వితంతవులకు ఏడాదికి రూ.48 వేలు, దివ్యాంగులకు రూ.72 వేలు పింఛన్ అందుతోంది. మంచానికి పరిమితమైన వారికైతే ప్రతి నెలా రూ.15 వేలు చొప్పున ఏడాదికి రూ.1.80 లక్షలు ఇస్తున్నాం ఈ లెక్కలన్నీ జగన్మోహన్ రెడ్డికి, బ్లూ మీడియాకు కనిపించవు తల్లికి వందనం పథకంలో 292 మందికి రూ.38.22 లక్షలు లబ్ధి చేకూరింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి పేదలకోసం అనేక సంక్షేమ కార్యక్రమలు పేదలకోసం అనేక సంక్షేమ కార్యక్రమలు అమలు చేస్తున్నారు . పేదరిక నిర్మూలనకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారు . రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ మాట్లాడుతూ. ఎన్షన్ లు పంపిణీ వృద్దులకు.వితంతువులుకు దివ్యాంగులకు భరోసా కల్పిస్తున్నవి ప్రతి నెల 1 తారీఖున పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంతో మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ , ఎంపీ లు , ఇతర ప్రజాప్రతినిదులు , కూటమి పార్టీ నాయకులను పేదల పెన్షన్ లబ్ధిదారుల ఇళ్ల వద్దకు పంపి సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్లు పంపిణీ చేయిస్తున్నారు గ్రామ , వార్డ్ , డివిజన్ సచివాలయ సిబ్బంది ఉదయానే లబ్ది దారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ లు పంపిణీ చేస్తూ అంకితభావంతో బాధ్యతతో చిత్త శుద్ధి గా పనిచేస్తున్నారు . వారికి కృత్ఞతలు , అభినందనలు తెలియచేస్తున్నాను ?పేదలకోసం నిరంతరం పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు .సంక్షేమం అంటేనే తెలుగుదేశం.తెలుగుదేశం అంటేనే సంక్షేమం ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీదర్ వర్మ భారతి,రజనీకాంత్ నాయుడు, జలపోతూ మురళి ఈతమాకుల హేమంత్, యశోద, మల్లమ్మ,దొడ్డ రెడ్డి రామకృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం,ముని గోపాల్, సరస్వతమ్మ, ప్రసాద్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

# కటారి దంపతుల హత్య కేసు ప్రజలకు నమ్మకం కలిగే తీర్పు



**తిరుపతి (ఎల్లో సింగం)**

తప్పు చేసిన వారు ఎవరూ కూడా తప్పించుకోలేరు చిత్తూరు కటారి దంపతుల హత్య కేసులో న్యాయవ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పెరిగే లా తీర్పు

-గొల్ల నరసింహా యాదవ్

ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులునరసింహా యాదవ్‌మీడియాతో మాట్లాడుతూ.మేయర్ దంపతుల హత్యకు హంతకులు పక్కాగా ప్లాన్ చేశారు. ప్రధాన నిందితులు చింటూ, వెంకటా చలపతి, జయప్రకాశ్ రెడ్డి, మంజునాథ్, వెంకటేశ్ బురఖాలు వేసు కుని 2015 నవంబరు 17వ తేదీన చిత్తూరు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. బ్యాగులో ఆయుధాలు, వాటిపై కూరగాయలతో వారిని మరికొందరు అనుసరిస్తూ లోపలకు వెళ్లారు. మేయర్ అనురాధ చాంబరులోకి మొదట చింటూ ప్రవేశించాడు. తన ముఖానికి ఉన్న బుర ఖాను తీసి.'నేనే చింటూను' అని గట్టిగా అరుస్తూ, వెంట తెచ్చుకున్న లేడీస్ హ్యాండ్ బ్యాగులోని పిస్టల్తో మేయర్ అనురాధను పాయింట్ బ్లాంక్లో కాల్చాడు. ఆమె అక్కడిక క్కడే ప్రాణాలొదిలారు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఆమె భర్త, చింటూ మేనమామ కఠారి మోహన్ బయటకు పరిగె త్తారు. ఆయనను పీఏ రూమ్ వద్ద వెంకటేశ్ కత్తితో నరి కాడు. కత్తి గాయంతోనే మోహన్ కాన్ఫరెన్సు హాల్లోకి పరిగె త్తారు. అక్కడ పొంచి ఉన్న మంజునాథ్, జయ ప్రకాశొడ్డి ఆయనను కత్తులతో నరికారు. చింటూ, వెంకటాచలపతి పిస్టళ్లతో కాల్పులు జరిపినా మోహన్కు బుల్లెట్ తగల్లేదు. ఇదంతా జరుగుతున్నప్పుడు సతీశ్ అనే వ్యక్తి మేయర్ చాంబర్లో ఉన్నారు. మేయర్ను సతీశ్ కాపాడే ప్రయత్నం చేయగా, మంజునాథ్ ఆయన వీపు మీద కత్తితో పొడి చాడు. నర సంహారం పూర్తి చేసుకుని వారంతా అక్కడి నుంచి వెళ్లిపోయారు. నెత్తుటి మడుగులో పడి ఉన్న అను రాధ, మోహన్లతోపాటు సతీశ్ను కార్యాలయ సిబ్బంది. చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా, మేయర్ నెత్తుటి మడుగులో పడి ఉన్న అను రాధ, మోహన్లతోపాటు సతీశ్ను కార్యాలయ సిబ్బంది. చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా, మేయర్ మరణిం చినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మోహన్, సతీశాను వేలూరు సీఎంసీ ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తుండ గానే మోహన్ మరణించారు. బతికి బయటపడ్డ సతీశ్ ఈ కేసులో ప్రధాన సాక్షిగా నిలిచారు. కాగా, ప్రధాన నింది తుడు చింటూకు నేర చరిత్ర ఉంది. 2007లో అప్పటి చిత్తూరు ఎమ్మెల్యే సీకే బాబుపై రెండుసార్లు హత్యా యత్నం జరగ్గా, తెర వెనుక చింటూ ఉన్నారని పోలీసులు కేసు కూడా పెట్టారు. కర్ణాటక రాష్ట్రం ముళబాగళకు చెందిన ఏ2 వెంకటాచలపతిని పోలీసులు సీకే బాబు హత్యాయత్నం కేసులో కూడా నిందితుడిగా చూపించారు. చింటూకు చలపతి మిత్రుడు. ఏ3 జయప్రకాశొడ్డి చింటూ వద్ద ఆఫీసు బాయ్ కాగా, ఏ4 మంజునాథ్ అతని వంట మనిషి. ఏ5 వెంకటేశ్ చింటూ కారు డ్రైవర్. వీరిలో వెంక టాచలపతి మినహా ఎవరికీ పెళ్లి కాలేదు. వీరిలో ముగ్గురికి ఆ ఘటనకు ముందు నేర చరిత్ర లేదు.చిత్తూరులో పదేళ్ల కిందట సంచలనం రేపిన మేయర్ దంప తుల హత్య కేసులో ఐదుగురికి ఉరిశిక్ష విధిస్తూ, జిల్లా కోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. 2015 నవంబరు 17న అప్పటి చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త మోహన్ను మున్సిపల్ కార్యాల యంలోని వారి చాంబర్లోనే చంపేశారు. అనురాధను తుపాకీతో కాల్చగా, మోహన్ను కత్తులతో నరికి చంపారు. అప్పట్లో ఈ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచల నంగా మారింది. మోహన్ మేనల్లుడు శ్రీరామచంద్రశే ఖర్ అలియాస్ చింటూయే ఈ ఘాతుకానికి పాల్ప డటం మరింత కలకలం రేపింది. కాల్పులకు ప్రత్యక్ష సాక్షి సతీశ్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు చింటూతోపాటు 23 మందిపై కేసు నమోదు చేసి రిమాండుకు పంపిం చారు. ఈ కేసులో 133 మంది సాక్షులుండగా, 57 మందిని కోర్టు విచారించింది. పదేళ్లపాటు సుమారు 352 సార్లు ఈ కేసు వాయిదా పడింది. ఈ నెల 24వ తేదీన కోర్టు చింటూ సహా ఐదుగురిపై నేర నిర్ధారణ జరిపింది. మిగతా నిందితు లపై కేసు కొట్టివేసింది. గురువారం చింటూ తరఫు న్యాయ వాది విజయచంద్రారెడ్డి పలు కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల పత్రాలను జిల్లా న్యాయమూ ర్తికి అందించారు. సుమారు నాలుగు గంటల సేపు వాద నల్ని విన్న జడ్జి,మరునాటికి వాయిదా వేశారు. శు క్రవారం చింటూతోపాటు వెంకటా చలపతి, జయప్రకాశ్ రెడ్డి, మంజునాథ్, వెంకటేశ్లకు ఉరిశిక్ష విధిస్తూ తుదితీర్పు వెలువరించారు. ఏ1 చింటూ బాధిత కఠారి కుటుంబీకులకు రూ.50 లక్షలు, ఆ దాడిలో గాయపడిన సతీశ్ (కేసులో ప్రత్యక్ష సాక్షి)కు రూ.20 లక్షలు పరిహారంగా చెల్లించాలని ఆదేశించారు. అలాగే ఏ2, ఏ3, ఏ4, ఏ5లకు రూ.11,500 చొప్పున జరిమానా విధించారు అని తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ సహకార సంవత్సరం దినోత్సవం-

## ప్రభుత్వానికి మరియు రైతులకు మధ్య వారధిగా జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ :- ఎంపీ బస్తిపాటి నాగరాజు, వై నాగేశ్వరరావు యాదవ్ డీసీఎంఎస్ చైర్మన్




కర్నూల్ లో జిల్లా పశువుల అభివృద్ధి సంఘం సమావేశ భవనము నందు డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కో ఆపరేటివ్ వర్క్ షాప్‌లి ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ బస్తిపాటి నాగరాజు గారు పాల్గొని మాటాడుతూ ఈ కో- ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ రైతులకి ప్రభుత్వానికి మధ్య వారధిగా ఆ పని చేస్తుందని దీని అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఈ సహకార సొసైటీ నందు చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతినా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రైతులకు పంట నష్టం జరగకుండా వారి పంటలను గిట్టుబాటు ధరకు ఈ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా కూటమి ప్రభుత్వం కొని రైతులకు ఆర్థిక నష్టం జరగకుండా చర్యలు తీసుకోనబడుతుందని తెలియజేశారు. వై. నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ %చీణూ% ప్రభుత్వం - రైతుల ప్రభుత్వం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు రైతులకు గిట్టుబాటు ధరలు కనిపిస్తూ రైతులకు నూతన టెక్నాలజీ అందుబాటులో ఉంచడం జరిగింది. టెక్నాలజీని రైతుల ఉపయోగించి ఉత్తమ పంటలను పండించు కోవాలని తెలిపారు.సంఘం అభివృద్ధికి తమ వంతుగా అన్ని విధాలుగా శ్రమిస్తూ సంఘాన్ని అభివృద్ధి పథములోనడుపు తామని అందుకు గాను లోక్ సభ సభ్యులైన శ్రీ బస్తిపాటి నాగరాజు గారి సహకారము అన్ని విధాలుగా తమకు ఉందని తెలిపారు .ముఖ్య అతిధులుగా హాజరైన కర్నూలు జిల్లా సహకార అధికారి అయినశ్రీ వెంకట కృష్ణ గారు ప్రసంగిస్తూ ఉమ్మడి కర్నూలు జిల్లా యందు జిల్లా సహకారమార్కెటింగ్ సొసైటీ సొసైటీ యొక్క సేవలను కొనియాడారు .ఈ సమావేశము నందు కర్నూలు జిల్లా సహకార ఆడిట్ అధికారి అయిన శ్రీమతి చెన్నమ్మ గారు మరియు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ కే.రామకృష్ణ గారు ,%ఱూజూ% శ్రీ నాగారమణయ్య గారు ,శ్రీ జయకర్ గారు ,శ్రీ పుల్లయ్య గారు మరియు బిజినెస్ మేనేజర్ శ్రీ %ఎ%. రాజేష్ కుమార్ గారు ,సహకార పరపతి సంఘాల %జజూ% లు మరియు కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ సంఘము యొక్క ఉద్యోగస్తులు పాల్గొని విజయవంతము చేశారు .

# అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగాన్ని ఎప్పటికీ మరువలేం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి

## పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఘనంగా నివాళులు



అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని రాష్ట్రం ఎప్పటికీ మరువలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని టవర్ క్లాక్ వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసి.. ఆంధ్రరాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి పొట్టిశ్రీరాములు అన్నారు. ఆరోజు మద్రాస్ రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మనకు అందించారన్నారు. ఆ తర్వాత ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రం విడిపోయి కష్టాల్లో ఉన్నా.. ఏపీ అన్ని రంగాల్లో ముందు నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికార భాష సంఘం మాజీ అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర నాయకుడు పొట్లూరి హరికృష్ణ, టిడిపి నాయకుడు రాజీవ్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, మాజీ కార్పొరేటర్ రాజారావు, టిడిపి నాయకులు కృష్ణం రఘు, కురుబ నారాయణస్వామి, బళ్లారి గోపాల్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక ఆలోచనలతో ప్రజలకు మెరుగైన వైద్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం.

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



ఆధునిక సాంకేతిక, నూతన ఆలోచనలతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని ప్రముఖ రేడియాలజిస్ట్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రేడియాలాజిస్ట్, ఇమేజింగ్ అసోసియేషన్ 11వ రాష్ట్ర కాన్ఫరెన్స్- 2025 లో ముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న రేడియాలజీ నిపుణులు ఒకే వేదికపై కలిసి ఆరోగ్యరంగ అభివృద్ధి కోసం చర్చించడం నిజంగా ప్రేరణనిచ్చే విషయం అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు ఆరోగ్య సేవలలో కొత్త



సాంకేతికతలు, నూతన ఆలోచనలతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో వైద్యరంగంలో అనేక సంస్కరణలు తెచ్చారని, ఐ ఆర్ ఐ ఏ లక్ష్యం కూడా అదేనని ఆమె అభినందించారు.

## దేవీపట్నం మండల టీడీపీ అనుబంధ సంఘాల తెలుగు మహిళా అధ్యక్షురాలు గా

## మాగపు కుమారి,ప్రధాన కార్యదర్శిగా కోసు శాంతకుమారి

దేవిపట్నం (ఎల్లో సింగం ప్రతినిధి):
రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆదేశాల మేరకు దేవీపట్నం మండల అనుబంధ సంఘాల తెలుగు మహిళా కమిటీ సభ్యులను నియమించడం జరిగిందని మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఓ ప్రకటనలో తెలియజేశారు.మండల మహిళా కమిటీఅధ్యక్షురాలిగా మాగపు కుమారి నియమితులయ్యారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రధాన కార్యదర్శిగా కోసు శాంత కుమారి, ఉపాధ్యక్షులుగా ఇరేటి సుజాత, చవలం ఉమా దేవి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా పూసం భాగ్యలక్ష్మి,నేరం బేబీ, కోసు బాపనమ్మ, కార్యదర్శులుగా జోగా వరలక్ష్మి, పేరుగాని రామయ్యమ్మ, కుండ్ల వెంకట రమణమ్మ, సభ్యులుగా నేరం సీతమ్మ,కొనుతుల రాజ్యలక్ష్మి, నీటిపల్లి లీలావతి, మడకం కృష్ణకుమారి, పెనుముచ్చు భవాని నియమించామని తెలియజేశారు.ఈ నియామకాల పట్ల నూతనంగా నియమితులైన సభ్యులందరూ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా




శ్రీనివాస్ యాదవ్ గారికి, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు గారికి, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీష దేవి గారికి, నియోజవర్గ పరిశీలకులు కొల్లు బోయిన శ్రీనివాస్ యాదవ్ గారికి, దేవీపట్నం మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు గారికి మండల నాయకులు అందరికి కూడా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. అంతేకాకుండా టిడిపి పార్టీకి మరియు మాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని మరియు పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకొని వెళ్తు అందరికి అందుబాటులో ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో హడక్ కమిటీ సభ్యులు మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు,తైలం గంగాధర్, సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు,కొండ్ల చిన్న కొండారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జొన్నల రాంబాబు(నాని),ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు,కేశవరపు చంద్ర కుమార్(పండు),మాజీ తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ, అరకు పార్లమెంటు బీసీ ఉపాధ్యక్షులు ముచ్చు నాగేశ్వరరావు,అడబాల వీరభద్రరావు, మండల బీసీ అధ్యక్షులు ముచ్చు త్రిమూర్తులు,సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్, పేరుగాని ఏసు,ఈత శివాజీ, కాసాని వెంకటేశ్వరరావు, మట్ట నరసింహమూర్తి(కాపు), కొత్తపల్లి సత్యనారాయణ, కారం పోచమ్మ, పుట్టపల్లి మల్లేష్,కర్రి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## తొగటవీర క్షత్రియ కార్తిక వన సమారాధన



మదనపల్లి (ఎల్లో సింగం)
నేడు రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు వారి నివాసంలో కలసి నరసరావుపేటలో 09-11-2025 న జరిగే తొగటవీర క్షత్రియ బంధువునకు ప్రత్యేక ఆహ్వాన పత్రిక అందజేసిన తోగవీర క్షక్రియ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు బాలయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వెంకట్ నారాయణ,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు అరుణ్ బాబు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మరియు కమిటీ సభ్యులు ఆహ్వానించారు.



1-11-2025 ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు - ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ - విద్యా,ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - నియోజకవర్గ పెద్దాయన - శాసనసభ్యులు శ్రీ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో " ఎన్టీఆర్ భరోసా పింఛన్లను " ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేషన్ కో - కన్వీనర్ & మాజీ జడ్పీటీసీ శ్రీ మతి బొమ్మనబోయిన విజయలక్ష్మి, జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటిలింగం బాబు(కె.కె.బాబు),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,ముంగర సీత,సచివాలయ పోలీసు సిబ్బంది బ్యాల తదితరులు పాల్గొన్నారు.

## పెనగలూరు మండలం శింగారెడ్డిపల్లిలో పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది



చిట్వేల్, నవంబర్ 1 ఎల్లో సింగం ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ , రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, అలాగే ఎమ్మెల్యే అరవ శ్రీధర్ నాయకత్వంలో శనివారం పెనగలూరు మండలం శింగారెడ్డిపల్లి పంచాయతీలో పింఛన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. పింఛన్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తూ నాయకులు ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను వివరించారు.రైల్వే కోడూరు నియోజకవర్గం అంతటా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా వివరించిన టీడీపీ యువ నాయకుడు మదన్ , "ప్రతి ఒక్క వ్యక్తికి పింఛన్ అందేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా సాగిపోవడమే మా లక్ష్యం" అని తెలిపారు.కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అలాగే గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పింఛన్ లబ్ధిదారులకు సేవలు అందించడంలో పాల్గొన్న సిబ్బందిని నాయకులు అభినందించారు.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నాయకత్వం కృతజ్ఞతలు తెలిపింది.

## మొంథా తుఫాను వలన నీటమునిగిన వరి పంట ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి



పులిచర్ల, (ఎల్లో సింగం)
మొంథా తుఫాను ప్రభావంతో పులిచర్ల మండలంలోని పోశంవారిపల్లె పంచాయతీ దిన్నుపాటివారిపల్లె గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోయారు. గ్రామ చెరువుకు సమీపంలోని పొలాల్లో రైతులు వేసిన వరి పంటలు వర్షాల వలన నీటమునిగి పూర్తిగా దెబ్బతిన్నాయి. చేతికొచ్చిన పంట నీటమునగడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో రవీంద్రారెడ్డి, రామనాథం, చంగయ్య, కృష్ణమ్మ, అనిత, వేణు మరియు బాధిత రైతులు ఎల్లంకివారిపల్లె వీఆర్వో, మండల వ్యవసాయ అధికారిని కలిసి అర్జీ సమర్పించారు. నష్టాన్ని పరిశీలించి, తక్షణమే ప్రభుత్వం నుంచి పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. రైతుల ఆవేదనపై అధికారులు స్పందించి, అవసరమైన నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఒకే ఇంట్లో 6మందికి పింఛన్, 36వేలు అందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రతి నెల ఒకటవ తేదిన జరిగే ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఒక ఆశ్చర్యకర సంఘటన కనిపించింది. అనంతపురం నగరంలోని 26వ డివిజన్ హమాలీ కాలనీలో ఒకే ఇంట్లో 6మంది దివ్యాంగుల పింఛన్ వస్తోంది. హమాలీ కాలనీలో నివాసముంటున్న సయ్యద్ తో పాటు అతని ఇద్దరు కొడుకులు, ఇద్దరు కోడళ్లు, ఒక మనవుడు ఉన్నారు. వీరంతా మూగవారు కావడంతో అందరికీ ప్రభుత్వం 6వేల చొప్పున పింఛన్ మంజూరు చేసింది. నేడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పింఛన్ల పంపిణీలో భాగంగా హమాలి కాలనీలో పర్యటించారు. ఈ క్రమంలో ఒకే ఇంట్లో ఆరు మందికి పింఛన్ వస్తోందని చెప్పడంతో దగ్గుపాటి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వారికి పింఛన్ అందజేయగా.. చేతులెత్తి నమస్కారం చేశారు. మాకు విధి చిన్న చూపు చూసినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం దేవునిలా ఆదుకుంటున్నారన్నారు.



వీరికి ప్రభుత్వం తరుపున ఇల్లు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

### ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి





హొళగుంద ఎల్లో సింగం న్యూస్

హొళగుంద మండల పరిధిలోని హెబ్బటం, పెద్ద గోనెహల్ ఇంగళదహల్ గ్రామలలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చ బండ కార్యక్రమన్ని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి నిర్వహించారు ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ పార్టీ అధికారం ఉన్నపుడు ప్రజల కు ఇంటి వద్దకే సేవలు అందించడనికి వాలంటీర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలు సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చింది వారు పేర్కొన్నారునేను ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుంచి హొళగుంద నుండి ధణపురం రోడ్డు అధ్వానంగా ఉందని, రోడ్డు వేయాలని జిల్లా అధికారులకు చాలా సార్లు వినతి పత్రం మరియు ధర్నాలు చేసిన కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ వారు అన్నారుఈ కూటమి ప్రభుత్వం విద్య వైద్యాన్ని వ్యాపారం చేస్తున్నరని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటికరణ చేస్తూ పేదలకు వైద్యం అందకుండా చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం నేర్పే రోజులు దగ్గర ఉన్నాయని వారు తెలియజేశారు పి పి పి విధానాన్ని రద్దు చేసేందుకే కోటిసంతకాల ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం నేర్పే రోజులు దగ్గర ఉన్నాయని వారు తెలియజేశారు పి పి పి విధానాన్ని రద్దు చేసేందుకే కోటిసంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని వారు తెలిపారు పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించి పి పి పి విధానాన్ని రద్దు చేసే వరకు ప్రతి ఒక్కరూ పోరాడాలని వారు సూచించారు విధానాన్ని రద్దు చేయకపోతే భవిష్యత్తులో రోగాలకు బాధపడిన వారు లక్షల్లో డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలిపారుకేంద్రం ప్రభుత్వం, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకూడదని చెప్పిందని అన్నారుపి పి పి విధానాన్ని రద్దు చేసేంతవరకు,పార్టీలకు అతీతంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి వారు పిలుపునిచ్చారు

ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయకూడదని ఈనెల 11వ తేదీన ఆలూరు లో ప్రైవేటీకరణ చేయకూడదని భారీర్యాలీ చేయడం జరుగుతుందనీ ఈ ర్యాలీకి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున రావాలని ఎమ్మెల్యే విరుపాక్షి పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, షఫీ ఉల్లా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప మూడు గ్రామాల సర్పంచులు కొత్త ఇంటి వెంకటరెడ్డి వెంకటరామిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కేగిరి వైఎస్ఆర్సిపి నాయకులు ప్రహల్లాద రెడ్డి మల్లికార్జున రఫీక్ మోనేష్ శంభో వెంకటగిరి ఎంపీటీసీలు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బి వి ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## పంచాయితీ నిధులు స్వాహా చేసినవారికి కఠిన చర్యలు తప్పవు

### పెద్దగొనేహాళ్ గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టిన డిఎల్పిఓ తిమ్మక్క

హొళగుంద ఎల్లో సింగం న్యూస్

పంచాయతీ నిధులు స్వాహా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని డిఎల్పిఓ తిమ్మక్క అన్నారు ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని పెద్దగోనెహాల్ గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టినట్లు వారు తెలిపారు అనంతరం పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచుల పై విచారణ చేసి ఈ నివేదికను జిల్లా ఉన్నత అధికారులకు పంపించి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని పరిశుభ్రత త్రాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి శుభ్రత డ్రైనేజీ క్లీనింగ్ పై ప్రత్యేక దృష్టి సాధించాలని ఆమె కార్యదర్శులకు సూచించారు లక్షల్లో స్వాహా చేసిన సర్పంచ్కు పంచాయతీ కార్యదర్శి ఆరోపణలు నిజమైతే



ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి చక్రవర్తి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ షఫీ రాజ్ కుమార్ గ్రామస్తులు వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు

## పోలవరం నిర్వాసితుల చెక్కుల పంపిణీ విజయవంతం

### కార్యక్రమం విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు

### గణేశుల ఆదినారాయణ వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు .

వేలేరుపాడు ఏలూరు జిల్లా ఎల్లో సింగం స్టాఫ్ రిపోర్టర్

వేలేరుపాడు కాలేజ్ గ్రౌండ్ లో జరిగిన పోలవరం నిర్వాసితుల చెక్కుల పంపిణీ కార్యక్రమాం విజయవంతం చేసిన ప్రజలకు కూటమి నాయకులు,కార్యకర్తలకు జిల్లా అధికారులకు,డివిజన్ అధికారులకు, మండల,గ్రామ స్థాయి అధికారులకు కార్యకర్తలకు జిల్లా అధికారులకు,డివిజన్ అధికారులకు, మండల,గ్రామ స్థాయి అధికారులకుఅందరికి..పోలవరం నియోజక వర్గం, రంపచోడవరం నియోజకవర్గం ల నుండి విచ్చేసిన కూటమి నాయకులకు,వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, కులసంఘల వారికి..పోలీసు శాఖ వారికి, మీడియా సోదరులకి, పాత్రికేయ మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశిన గణేశుల ఆదినారాయణ వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు
.



## ఎన్టీఅర్ భరోసా పెన్షన్లు కార్యక్రమం















కుప్పం నవంబర్ 1(ఎల్లోసింగం)

కుప్పం మండలం గోనుగూరు పంచాయతీ లోఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జరిగింది .ఈ కార్యక్రమంలో పంచాయితీ ముఖ్య నాయకులు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## నంద్యాల కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో తుఫాను నష్టంపై అధికారులతో సమీక్ష సమావేశం,




నంద్యాల జిల్లా, నవంబర్ 1, (ఎల్లో సింగం )

నిర్వహించాను.. తుఫాను ప్రభావం ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందో కలెక్టర్ గారు ముందస్తుగానే అంచనా వేసి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.. వరద నీరు రివర్స్ లో వెళ్లే విధంగా ప్రణాళికబద్ధంగా వ్యవహరించిన నీటిపారుదల శాఖకు అభినందనలు.. తుఫాను సమయంలో జిల్లా యంత్రాంగం వ్యవహరించిన తీరు ఒక కేస్ స్టడీ.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గారి దృష్టికి తీసుకెళ్తాను.. ఏ ఒక్క రైతు నష్టపోకుండా పంటనష్టాన్ని అంచనా వేయాలని అధికారులను కోరాను.. ఆర్ %ఒ% బి అధికారులు రహదారులకు జరిగిన నష్టాన్ని త్వరగా అంచనా వేయాలి.. అవసరమైతే ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఆయా రహదారులను త్వరితగతిన పునర్నిర్మిస్తాం.. గతంలో బనగానపల్లెలో కుందునది ప్రవాహం వల్ల తీవ్ర పంటనష్టం వాటిల్లేది.. ఇప్పుడు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయడంతో పంటనష్టం తీవ్రత తగ్గింది. జిల్లాలో పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది.



1-11-2025 ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో " ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టిశ్రీరాములు గారి " విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేషన్ కో - కన్వీనర్ %ఒ% మాజీ జడ్పీటీసీ శ్రీమతి బొమ్మనబోయిన విజయలక్ష్మీ,జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటిలింగం బాబు(కె.కె.బాబు),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,టిడిపి మైనారిటీ నాయకులు యమ్.డి.ఉస్మాన్,దైతగుంజ రామస్వామి,ముంగర సీత,గొట్టాపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన కార్యాలయంలో ఆనాల సునీల్ జన్మదిన వేడుకలు ఘనం

## -సేవా కార్యక్రమాలతో సామాజిక న్యాయం చాటుకున్న పార్టీ శ్రేణులు





చిట్వేల్ నవంబర్ 1 ఎల్లో సింగం ప్రతినిధి

జనసేన పార్టీకి చెందిన యువ నాయకుడు ఆనాల సునీల్ జన్మదిన వేడుకలు శనివారం నాడు చిట్వేల్ జనసేన కార్యాలయంలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ వేడుకలను పార్టీ నాయకులైన పగడాల శివ, కంచర్ల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

**-ముఖ్య అతిథి - సందడి:**

ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి తాతంశెట్టి నాగేంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా, ఆయన సునీల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సునీల్ కేక్ కట్ చేసి, పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం ప్రాంగణంలో భారీగా బాణాసంచా పేల్చి, పూలవర్షం కురిపించడంతో పార్టీ కార్యాలయం పూర్తిగా సందడిగా మారింది.

**-పార్టీ నాయకుల ప్రసంగం:**

ముఖ్య అతిథులు మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాల గురించి వివరించారు. సామాజిక న్యాయం మరియు సేవా ధ్యేయంతో జనసేన పార్టీ ముందుకు సాగుతోందని వారు పేర్కొన్నారు. ఆనాల సునీల్ వంటి యువ నాయకులు పార్టీకి బలం చేకూరుస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో ప్రజా సేవలో సునీల్ మరింత చురుకుగా పాల్గొని, పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారు ఆకాంక్షించారు.

**-ఆధ్యాత్మిక - సేవా కార్యక్రమాలు:**

తన జన్మదినం సందర్భంగా ఆనాల సునీల్ వ్యక్తిగతంగా పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన పెంచలకోన ఆలయంలో మరియు చిట్వేల్‌లోని శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. జన్మదిన వేడుకల అనంతరం, పార్టీ కార్యకర్తలు కీలకమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల పేద కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా జనసేన పార్టీ సామాజిక సేవ పట్ల తమకున్న నిబద్ధతను మరోసారి చాటుకుంది.

**-పాల్గొన్నవారు:**

ఈ జన్మదిన వేడుకలు మరియు సేవా కార్యక్రమాలలో జోగినేని మణి, అల్లం రమేష్, జగన్ మోహన్ రాజు, గణపతి రాయుడు, మద్నేని కనకరాజు, చలపతి, సుభాష్ చంద్రబోస్, రమేష్, పసల శివ, దహాడు దినేష్ తో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలు, సునీల్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతకాపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తజనం కార్తీకమాసం, శనివారం ఏకాదశి తో ఊహించనంతగా తరలివచ్చి భక్తులు

## 90శాతం మహిళలు

రాజాం ఎల్లో సింగం

కార్తీకమాసం శనివారం ఏకాదశి పవిత్రమైన రోజు కావడంతో రాజాంలోని టిటిడి ఆధ్వర్యంలోని అంతకాపల్లి గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం బాలాజీ టెంపుల్) కు పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చారు. ప్రతీ శనివారం సుమారుగా 3వేల మంది భక్తులు వస్తారు. కార్తీక మాసంశనివారం ఏకాదశి కావడంతోనేడు ఊహించినదానికంటే ఎక్కువ మంది భక్తులు ఆలయానికి తరలి రావడంతో, ఆలయ పర్యవేక్షకులు రమేష్ తక్షణ చర్యలు తీసుకున్నారు. దీంతో రద్దీ నియంత్రణ జరిగింది. భక్తులలో దాదాపుగా 90 శాతంమహిళలే. ఉండడం గమనార్హం ఆలయం లోపల భక్తుల రద్దీ ఉన్నంతవరకు మెయిన్ ద్వారం తలుపులు మూసివేసి, రద్దీ తగ్గిన తర్వాత మళ్లీ తలుపులు తెరిచి మరికొంతమంది భక్తులను విడిచిపెట్ట శ్రీ స్వామివారి దర్శనం భక్తులు చేసుకున్నారు.



# ఎన్టీఅర్ భరోసా పెంక్షన్ కార్యక్రమం





కుప్పం నవంబర్ 1(ఎల్లోసింగం)

కుప్పం మండలం కృష్ణదాసనపల్లి పంచాయతీ కీ చెందిన మటార్లపల్లి మరియు వరమనూరు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కుప్పం నియోజకవర్గ ఐ.టీడీపి ఉపాధ్యక్షులు ఇ.ఆర్.బి బాలాజీ మరియు వీఆర్వో

# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా

రాజంపేట,నవంబర్ 1,(ఎల్లో సింగం ప్రతినిధి)

36 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులకు ఉన్నతముగా తీర్చిదిద్దిన మాడపూరి నారాయణ పదవి విరమణ సందర్భంగా నిర్వహించిన ఘన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూగురువులు సమాజ నిర్మాతలు.విద్యారంగ అభివృద్ధికి వారి కృషి అమూల్యమని.నారాయణ గారి సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో టంగుటూరు ఎంపీటీసీ భువన బోయిన పెంచలయ్య,టిడిపి నాయకులు జయరాం,గుగ్గిళ్ళ సుబ్బరాయుడు,ఆడపూరు స్కూల్ చైర్మన్ ఇరువురి




మురళి,పఠాన్ మెహర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మొదటికొచ్చిన రైతుల సమస్యలు

కుప్పం సెప్టెంబర్ 01/ఏల్లో సింగం

చిత్తూరు జిల్లా ,కుప్పం మండలంలోని ఆవులనత్తం రెవెన్యూ పరిధిలోగల రాతి క్వారీ విషయమై గతంలో స్థానిక రైతులు సుమారు 155 రోజులు శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ క్వారీ పనులు మొదలైయ్యాయి. ఆ విషయం గ్రహించిన బాధిత రైతులు వారి సమస్యలు పరిష్కారం కాలేదని శాంతియుత నిరసనలు చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా క్వారీ సిబ్బంది కొంతమంది రైతులను రెచ్చగొట్టడంతో ఆగ్రహానికి గురైన రైతులు క్వారీ టిప్పర్ లోడును అడ్డుకోవడం జరిగింది. అవన్నీ ఏమి పట్టించుకోకుండా టిప్పరు అకస్మాత్తుగా రైతుల మీద దూసుకొని రావడం జరిగింది . రైతులు ప్రాణభయంతో ప్రాణాన్ని గుప్పెట్లో పెట్టుకొని క్షణాలో తప్పించుకోవడం జరిగింది. గతంలో కూడా శాంతియుత నిరసన సందర్భంగా రాత్రికి రాత్రే రైతుల టెంటు పరదాలకు నిప్పు పెట్టడం కోసమెరుపు. అనంతరం కొంత సమయానికి కుప్పం అర్బన్ సీఐ శంకరయ్య వారి బృందం ఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి నచ్చచెప్పి ఇరువురుని శాంతింప చేసి సమస్య సద్దుమణిగి ,పరిష్కారం అయ్యేంతవరకు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని ఇరువురికి



తెలియజేస్తూ వారి వివరాలు తీసుకొని వెనుతిరిగారు. గతంలో సదరు విషయంపై సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనమ్మ కుప్పం పర్యటన భాగంలో వానగుట్టపల్లి గ్రామంలో జరిగిన మీటింగ్ లో క్వారీ సమస్యల విషయాన్ని రైతులు ఆమెకి అర్జీ రూపంలో తెలియజేశారు. అందుకు స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది . అంతేకాకుండా గతంలో రైతుల శాంతియుత నిరసన సందర్భంగా వివిధ పార్టీల వారు సామాజిక బాధ్యత కలిగిన సంస్థల వ్యక్తులు రైతులకు మద్దతుగా నిలిచారు. అయినప్పటికీ రైతులకు ఎటువంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు



మేకకు పి ఓ పి చేసినా పశు వైద్యాధికారిఆమదాలవలస మున్సిపాలిటీ ఆమదాలవలస పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి ఏ డీ జి నారాయణ రావు మేకకు పి ఓ పి చికిత్స చేసి విరిగినా కాళ్లకు చికిత్స అందించడం జరిగింది. ఈయనతో పాటు వైద్యాధికారి కే స్వర్ణకీర్తి, నిఖిల మరియు రాజశేఖర్ అప్పలనాయుడు రాజు పాలొగొన్నారు

# రాజకీయాన్నే వ్యాపారంగా మార్చి 450ఎకరాల ఆస్తి సంపాదించావ్

## జిల్లా అధ్యక్షుడు అనంతకు.. ఎమ్మెల్యే దగ్గుపాటి స్ట్రాంగ్ కౌంటర్

**-నగరంలోని పలు కాలనీల్లో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**
**-హమాలీ కాలనీలో ఒక ఇంట్లో 6మందికి 36వేల పింఛన్ అందించిన ఎమ్మెల్యే**
**-70ఏళ్ల వయసు వచ్చినా అబద్ధాలు, కుట్రలు మానలేదంటూ ఆగ్రహం**
**-ఈ 16నెలల్లో ఒక్క సెంట్ భూమి మా పేరు మీద చూపండి.. ఎమ్మెల్యే**

అనంతపురం ఎల్లో సింగం

రాజకీయాన్నే వ్యాపారంగా చేసుకుని వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి.. అనంతపురంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో 450 ఎకరాలు అక్రమంగా సంపాదించారని.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. శనివారం అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 39, 26, 8వ డివిజన్ల పరిధిలో ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేసి.. వారి స్పందన తెలుసుకున్నారు. హమాలీ కాలనీలో ఒకే ఇంట్లో 6మందికి 36వేల రూపాయల పింఛన్ రావడం పట్ల ఎమ్మెల్యే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంట్లో సయ్యద్ అతని ఇద్దరు కుమారులు, ఇద్దరు కోడళ్లు, మనవడు మూగవారు కావడంతో 6 మందికి ఒక్కొక్కరికి 6000 చొప్పున 36వేలు ప్రతినెల పింఛన్ అందుతోందని వారు చెప్పారు. విధి చిన్నచూపు చూసినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దమనసుతో తమకు పింఛన్ అందిస్తున్నారని వారు ఎమ్మెల్యేకి నమస్కరించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. 39వ డివిజన్ వడ్డే కాలనీ, 26వ డివిజన్ హమాలీ కాలనీలలో 70 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి ఇంటి వద్దకే అందిస్తున్న ఘనత ఒక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పింఛన్ల పంపిణీ రోజున ఒక్కో జిల్లాకు వెళ్లి వారి అభిప్రాయాలనుముఖ్యమంత్రి తెలుసుకుంటు న్నారన్నారు. మరోవైపు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి చేసిన వ్యాఖ్యల మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పేరు మీద కానీ నా బంధువుల పేరు మీద కానీ.. ఈ 16నెలల్లో ఒక్క సెంటు భూమి కొన్నేమేమో చూపించాలని సవాల్ విసిరారు. వాస్తవంగా మీరు 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న మీకు వ్యాపారాలు లేవు, రియల్ ఎస్టేట్ లేదు కేవలం రాజకీయమే వ్యాపారంగా చేసుకున్నారన్నారు. అనంతపురంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో 450 ఎకరాల భూమి ఉందంటే.. మీరు ఏ స్థాయిలో అక్రమంగా సంపాదించారో అర్థమవుతోందన్నారు. 20/1, 22/1, 50/2, 51/2, 26, 49/2, 35/2, 23/2%ఎ%, 49/1 సర్వే నెంబర్లలోని డీసీ భూములు మీకు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. మీ సోదరులు సుబ్బారెడ్డి, చంద్రారెడ్డిలు, సోదరుడి భార్య మాలతి పేరు మీద, నీ పేరు మీద ఉన్న భూములు ఎక్కడవని నిలదీశారు. మీ 9నెలబర్లు, చీకటి రాజకీయాలు తెలిసే ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోపెట్టారన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి.. రాష్ట్రాన్ని జగన్ రెడ్డి నాశనం చేసి పోయారన్నారు. వ్యవసాయం గురించి మాట్లాడే నైతిక హక్కు అనంత వెంకటరామిరెడ్డికి, వైసీపీ నాయకులకు లేదన్నారు. ఎన్నికల ముందు హంద్రీనీవా ద్వారా 6300 క్యూసెక్కులకు కాలువ సామర్థ్యాన్ని పెంచుతామని ప్రజలు చెప్పారన్నారు. కానీ ఒక్క మీటర్ కాలువ కూడా తవ్వలేదన్నారు. తాము 100 రోజుల్లోనే 800 కోట్ల రూపాయలతో పనులు చేపట్టి.. 3850 క్యూసెక్కులకు కాలువ సామర్థ్యాన్ని పెంచామన్నారు. పైగా 2200 క్యూసెక్కులకు మించి నీరు రావడంలేదని అబద్ధాలు చెప్పడం సరైంది కాదన్నారు. ఒక్కసారి అయినా కాలువ మీద పర్యటిస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఇటీవల సమావేశంలో 4వేల క్యూసెక్కులకు తగ్గకుండా నీరు రావాలని చెప్పారన్నారు. 70 ఏళ్ల వయసులో 40 ఏళ్ల అనుభవం ఉండి కూడా ఇలాంటి అబద్ధాలు ఎలా చెబుతారని ప్రశ్నించారు. కనీసం ఒక్క రైతుకైనా మీ ప్రభుత్వంలో డ్రిప్ ఇచ్చారా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే లక్ష ఎకరాలకు పైగా డ్రిప్ అందించిందన్నారు. అనంతపురం జిల్లాని దేశంలోనే హార్టికల్చర్ లో నెంబర్ వన్ గా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎక్కడైనా దేశంలో పండ్లు కొనుగోలు చేయాలంటే అనంతపురంవి నాణ్యతగా ఉంటాయని చెప్పే స్థాయికి తీసుకెళ్లారన్నారు. రైతులను ఆదుకోలేదని పచ్చి అబద్ధాలు చెప్పడం సరైంది కాదన్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతులకు 8 రూపాయలు అదనంగా చెల్లించారని.. ఉల్లిపాయలకు గిట్టుబాటు ధర లేకపోతే కర్నూలు జిల్లాలో వారికి గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. మీ హయాంలో ఒక్క పరిశ్రమమైన తీసుకొచ్చారా అని నిలదీశారు. పరిశ్రమలు తీసుకు రాకపోగా ఒక ఎంపీ కియా పరిశ్రమను బెదిరించి.. అక్కడ అనుబంధ పరిశ్రమలు రాకుండా చేశారన్నారు. ఇప్పుడు అదే స్థానంలో పెద్ద ఎత్తున ఆటోమొబైల్స్ కంపెనీలు వస్తున్నాయన్నారు. హుందాయ్ కంపెనీ కూడా ఇక్కడ తన ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. సోలార్ విండ్ పరిశ్రమలు కూడా పెద్ద ఎత్తున తీసుకొస్తున్నారన్నారు. ఏడాదిన్నర కాలంలోనే 12 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయన్నారు. గూగుల్ డేటా సెంటర్ విశాఖలో 87 వేల కోట్ల రూపాయలంతో డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోందన్నారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో ఇండస్ట్రియల్ సమ్మిట్ ఏర్పాటు చేస్తున్నారని.. ఇందుకోసం పరిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా, దుబాయ్, లండన్ లో పర్యటిస్తున్నారన్నారు. 75 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రం కోసం దేశ విదేశాల్లో పరుగులు తీస్తుంటే.. 70 ఏళ్ల వయసు వచ్చిన మీరు ఇంట్లో కూర్చొని అబద్ధాలు చెబుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శలు చేశారు. ఏరోజైనా మీరు ఇంటి నుంచి బయటకు వచ్చి చూస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. అనంతపురం తాగునీటి సమస్య కానీ లేదా అనంతపురం చెరువు వైపు కానీ ఏ రోజైన కన్నెత్తి చూశారా అని నిలదీశారు. ఒక్క డివిజన్ లో పర్యటిస్తే మీకు వాస్తవాలు తెలుస్తాయన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. 17 మెడికల్ కళాశాలలు తెచ్చామని.. అన్నీ బేస్మెంట్ లెవల్ లోనే వదిలేసి వెళ్లిపోయిన చరిత్ర మీదన్నారు. ఆసుపత్రులను త్వరితగతిన పూర్తి చేసి.. ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతోనే పిపిపి మోడల్లో వీటిని చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఇందులో ప్రైవేట్ అన్న అంశమే లేదన్నారు. పైగా దీనిపై కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో గందరగోళాన్ని భయాందోళనలు సృష్టిస్తున్నారన్నారు. సంతకాలు చేయని వారిని పై దాడులు కూడా చేస్తున్నారన్నారు. కొందరు ఎస్సీ లపై సంతకాలు చేయలేదని దాడులు చేశారని వారు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారన్నారు. అక్రమ మద్యం, కల్తీ మద్యం గురించి మీరు మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. మీ హయాంలో నాసిరకం మద్యం వలన వేల మంది చనిపోయారని.. అనంతపురం నగరంలో ప్రస్తుతం బాధిత కుటుంబాల వారంతా మీపై కేసులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మరొకసారి ప్రభుత్వంపై కాని, మాపై కాని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మీ ఇంటిని ముట్టడించేందుకు కూడా వెనకాడమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు.



---

## బొప్పాయి విత్తనాలు, నర్సరీలపై ప్రభుత్వ నియంత్రణ అవసరం: కే. ప్రభాకర్ రెడ్డి






చిట్వేల్, నవంబర్ 1: ఎల్లో సింగం ప్రతినిధి

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో బొప్పాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉదయం సీఐటీయూ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, బొప్పాయి విత్తనాలు మరియు ఫ్రూట్ నర్సరీలపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని నియంత్రణ చర్యలు తీసుకోవాలని కోరారు. విత్తనాల కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించే బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కోడూరు, రాజంపేట నియోజకవర్గాల్లో బొప్పాయి సాగు విస్తారంగా జరుగుతుందని, ఈ ఏడాది పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోయారని తెలిపారు. విత్తనాల డీలర్లు తైవాన్ "రెడ్ లేడీ" విత్తనాలు దిగుమతి కాలేదని చెబుతూ, కృత్రిమ కొరత సృష్టించి నర్సరీల ద్వారా అధిక ధరలకు మొక్కలు విక్రయిస్తున్నారని విమర్శించారు. ఇకపై లైసెన్సు కలిగిన డీలర్లు రైల్వే కోడూరులోనే షాపులు ఏర్పాటు చేసి నేరుగా రైతులకు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే, విత్తనాలు ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలని, బ్లాక్ మార్కెట్‌లో అమ్మే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు 25 శాతం సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలను హార్టికల్చర్, అగ్రికల్చర్, రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించాలన్నారు. బొప్పాయి మొక్కలు కొనుగోలు చేసే రైతులకు నర్సరీలు తప్పనిసరిగా బిల్లులు, రసీదులు ఇవ్వాలని సూచించారు. తరువాత ప్రభాకర్ రెడ్డి రైల్వే కోడూరులోని పలు బొప్పాయి నర్సరీలను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆర్టికల్చర్ హెచ్ఓ భాస్కర్ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. భాస్కర్‌గారు నర్సరీలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని, సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్. చంద్రశేఖర్, రైతు సంఘం నాయకులు పంది కాళ్ల మణి, ఏదోటి ఆదినారాయణ, సుబ్బరాజు, ఈశ్వరయ్య, బాల, అంకయ్య, కేశవులు, పి. జాన్ ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పి. లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఓటు ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమం




రాయచోటి నవంబరు, 1 (ఎల్లో సింహం ప్రతినిధి)

రాయచోటి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఎం,పీ యు,పి ఉర్దూ స్కూల్ నందు ఓటు ప్రాముఖ్యత గురించి ప్రత్యేక శిబిరం నిర్వహించడమైనది. ఇందులో భాగంగా 5వ రోజు ఓటు ప్రాముఖ్యత గురించి ఎన్ఎస్ఎస్ బృందం ప్రజలలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి,జ్యోతి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఒక పౌరుని అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిందని అన్నారు. ఓటు వేయడం ప్రతి పౌరుని బాధ్యత అని, మనం ఓటు ద్వారా మంచి నాయకత్వాన్ని ఎంచుకోవచ్చని ప్రజలకు తెలిపారు. ఒక ఓటు కూడా దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి కలిగినదని ప్రజలకు వివరించారు. సమాజంలో మంచి మార్పు కోరుకునే ప్రతి పౌరుడు తన ఓటు హక్కునువినియోగించుకోవాలని వారు ప్రజలకు తెలిపారు. ఓటు మీ హక్కు మాత్రమే కాదు అది మీ భవిష్యత్తు కూడా అనే నినాదంతో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. వెంకటరమణ, అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు,

# పేదల సామాజిక భద్రత,ఆర్థిక భరోసాకు పించన్లు పంపిణీ

## గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం..

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సామాజిక భద్రత,ఆర్థిక భరోసానే ప్రధాన లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు షేక్. జానీ బేగం తెలిపారు.మేడి కొండూరు మండలం యలవర్తి పాడు గ్రామం లో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు పాల్గొన్న గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి డ్వాక్రా సాధికారక సమస్త అధ్యక్షురాలు షేక్.జానీ బేగం కలిసి పాల్గొన్నారు.లబ్ధి దారులతో మాట్లాడి పెన్షన్ తో పాటు మహిళలకు,వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జానీ బేగం మాట్లాడుతూ విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు సారథ్యంలో పేదల సంక్షేమంలో సీఎం చంద్రబాబు సారథ్యంలో పేదల సంక్షేమంలో ఎక్కడా రాజీ పడకుండా కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పింఛన్లు పెంచి ఇస్తున్నట్లు వెల్లడించారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు,సామాజికంగా వెనుకబడిన పలు వర్గాలకు ఆర్థికంగా చేయూత అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రతి నెలా రూ.4వేల నుంచి రూ.15వేల ఆర్థిక సాయం పింఛన్ రూపంలో లభిస్తుందన్నారు.అలాగే 'దీపం 2.0' కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,'తల్లికి వందనం' కింద పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15వేలు,'స్త్రీ శక్తి' కింద ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు'అన్నదాత సుఖీభవ'కింద రూ.20 వేల పెట్టుబడి సాయంసుఖీభవ'కింద రూ.20 వేల పెట్టుబడి సాయం,,'ఆటోడ్రైవర్ల సేవలో' కింద ఆటో సోదరులకు రూ.15





వేలు,5 రూపాయలకే టిఫిన్,భోజనం అందించే'అన్న క్యాంటీన్ల'పునరుద్ధరణ తదితర పథకాలు పేదల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ఉపయోగపడుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ :

## గన్నవరం మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్



గన్నవరం, ఎల్లో సింగం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పథకంలో భాగంగా ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు శనివారం నాడు గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్ గన్నవరం మండలం, జక్కులనెక్కలం గ్రామంలో పర్యటించి స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేసి వారి కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు ప్రతి నెల సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా, లేదా ఆరా తీశారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్నట్లు లబ్ధిదారులు వివరించారు. ?ఈ సందర్భంగా గూడపాటి తులసిమోహన్ మాట్లాడుతూ..., ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఉదయం 6.00 గంటల నుంచి గన్నవరం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. సాయంత్రానికి నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తయ్యేలా చూడాలని స్థానిక నాయకులకు తులసిమోహన్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జక్కులనెక్కలం గ్రామ టిడిపి అధ్యక్షులు తులిమెల్లి బాలసుబ్రహ్మణ్యం, గ్రామ టిడిపి నాయకులు మరియు స్థానిక సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎద్దల విజయ సాగర్



నందలూరు నవంబర్ 1,(ఎల్లో సింగం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మత్మంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నందులూరు గ్రామపంచాయతీ పెటగడ్డ పరిసరాలలో తెలుగుదేశం పార్టీ నాయకులతో మరియు సచివాలయం సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎద్దల విజయ సాగర్ పాల్గొని వారి చేతుల మీదగా పెన్షన్ లబ్ధిదారులకు అందించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సేవలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని కూటమి ప్రభుత్వం పేదలకు అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నందలూరు సర్పంచ్ రాము,ఉప్పుశెట్టి సుధీర్ కుమార్ ,గంధం గంగాధర్,గుండు సురేష్,ఉప్పు శెట్టి రెడ్డయ్య, మహబూబ్ బాషా, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పనసవలస ఆలయంలో ఏకాదశి పూజలు



రాజాం ఎల్లో సింగం

కార్తీకమాసం శనివారం ఏకాదశి పర్వదినం సందర్భంగా స్థానిక శ్రీ రాజవేణుగోపాలస్వామి వారి ఆలయంలో పీఠాధిపతి తిరుమల రంగనాధాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. స్థానిక భక్తజనబృందంతో పాటు చినపననలవలన కాగితాపల్లి, గలవల్లి, అన్నవరం, వెంకటాపురం, బాలకవివలస, తోకలవలస, ఎస్. రంగారాయపురం తదితర గ్రామాల భజన బృందాలు ఆధ్వర్యంలో భజన కార్యక్రమం జరిగింది. ఏకాదశి రోజు సూర్యోదయం నుండి ద్వాదశి రోజు సూర్యోదయం వరకు విరామం లేకుండా భజనలు చేస్తారు. విద్యార్థులు, యువకులు విష్ణు సహస్ర నామ పారాయణ చేశారు. కార్యక్రమం లో నిర్వాహకులు నేతల అప్పలనాయుడు. ఇజ్జాడ అప్పలనాయుడు, వెంకు నాయుడు, గేదెల కూర్మి నాయుడు, వెంకటరమణ, రామకృష్ణ, కడగల నాగరాజు, బోడి నాయుడు, డబ్బాడ నత్యం నాయుడు,గడే రవి, మురళీ, ఐ గోపాల కృష్ణ, శంకర రావు, మన్మధరావు అర్చకులు పినపాటి రవి ఆచార్యులు, పరిసర గ్రామాల ప్రజలు. భక్తులు ఏ విశేషం గా పాల్గొన్నారు. కమిటీ సభ్యులు, ధర్మకర్తలు ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామంలోని అయ్యప్ప సన్నిధానం భక్తులకు, భజన బృందం సభ్యులకు అన్నదానం. ప్రసాద వితరణ చేశారు.

# ఉత్సాహంగా కృష్ణా జిల్లా స్థాయి షటిల్ బాడ్మింటన్ ఎంపికలు





గన్నవరం, ఎల్లో సింగం

కృష్ణా జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం నాడు గన్నవరం కే.వి.ఆర్ ఇండోర్ స్టేడియం లో అండర్ 17 బాల, బాలికల షటిల్ బాడ్మింటన్ ఎంపికలు ఉత్సాహంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించి పోటీపడ్డారు. ఎంపికలకు ముందు జరిగిన కార్యక్రమంలో జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్సులు యం.అరుణ, జి. రాంబాబు లు మాట్లాడుతూ సత్తా కలిగిన క్రీడాకారులను జిల్లా జట్టు కు ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు, సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు సి.హెచ్. చంద్ర శేఖర్, గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.వి.ఆర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అశోక్, ముకుంద, గంగాధర్ కృష్ణ ప్రియ, రామారావు, వెంకటేశ్వరరావు, బాలకృష్ణ,గీత,టాన్య గిరి, శాంతి, సుజాత తదితరులు ఎంపికలు నిర్వహించారు.

# నేత్రాల దాతలు ఆదర్శనీయులు



రాజాం ఎల్లో సింగం

నేత్రదానం కుటుంబ సంప్రదాయం కావాలని ఎంపిడిఓ జె. ఆనందరావు అన్నారు. స్థానిక రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన కోట్ల నారాయణరావు. రవ్వ అమ్మడమ్మ నేత్రాలు దానం చేసిన కుటుంబ సభ్యుల అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములైన కుటుంబీకులు అనేక మందికి మార్గదర్శకులంటూ వారిని అభినందించారు. నేత్రాలు దానం చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ రాజాం ఛైర్మన్ కొత్త సాయి ప్రశాంత్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, డా. జ్యోతిబసు, కొల్లూరు తిరుమలేశ్వరరావు, నీలకంఠేశ్వర యాదవ్, తవిటయ్య, కొల్లా పార్థసారథి, స్వాతి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. నేత్రాలు దానం చేసేందుకు ఆలోచన చేసేవారు రెడ్ క్రాస్ రాజాం ఛైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ మొబైల్ నెం. 94401 31160 , పెంకి చైతన్యకుమార్ మొబైల్ నెం. 91 89789 19666 కు సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

# ఎన్టీఅర్ భరోసా పెన్షన్లు కార్యక్రమం



కుప్పం నవంబర్ 01/ఏల్లో సింగం

కుప్పం మండలం గోనుగూరు పంచాయతీ లోఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జరిగింది .ఈ కార్యక్రమంలో పంచాయితీ ముఖ్య నాయకులు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# కాశీబుగ్గలో విషాద ఛాయలు..!

## ఆలయంలో తొక్కిసలాట తొమ్మిది మంది మహిళలు దుర్మరణం..

**-మృతుల సంఖ్య పెరిగే అవకాశం**

**-ఏకాదశి రోజున కన్నీటి మయం**

**-కేంద్ర, రాష్ట్ర నాయకుల సంతాపం**





శ్రీకాకుళం నవంబర్ 01(ఎల్లో సింగం)
కార్తీక ఏకాదశిరోజున కాశీబుగ్గలో పెను విషదం చోటుచేసుకుంది. స్థానికంగానున్న వేంకటేశ్వ రాలయంలో శనివారం రోజున తొక్కిసలాట జరిగిన తొమ్మిది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. మరికొంతమంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. జిల్లా ప్రజలన ఈ ఘటన ఒక్కసారిగా కలిచివేసింది. కాశీబుగ్గ-పలాసలో చిన్న తిరుపతిగా పేరుగాంచిన ఓ ఆలయంలో కార్తీక ఏకాదశి సందర్భంగా ఒకేసారి భక్తులు పోటెత్తారు. ఈ ఆలయంలో ఒకే ద్వారం ఉ ఒడడంతో వచ్చీ వెళ్లే భక్తులు మధ్యనున్న ఇనుప గజాలు విరిగిపోవడంతో భక్తులందరూ కలిసిపోయి తొక్కిసలాట జరిగేందుకు కారణమైంది. నిర్వాహకులెవరూ అందుబాటులో లేరు. ఈ ఆలయం నూతనంగా నిర్మించారు. తిరుపతి మాదిరిగా స్వామివారి దర్శనం కల్పిస్తోండడంతో ఇక్కడకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగింది. కేవలం రెండువేల మంది మాత్రమే వచ్చివెళ్లేందుకు ఈ ఆలయంలో అవకాశం ఉంది, కానీ ఏకాదశి సందర్భంగాద భక్తులు సుమారు 25 వేల మందివరకు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. నాలుగేళ్ల కిందట సువిశాల స్థలంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఆలయ ధర్మకర్త హరి ముకుంద పండా. తనకున్న 12 ఎకరాల స్థలంలో స్వామివారి ఆలయాన్ని నిర్మించారు. గత మేలోనే ఆలయాన్ని ప్రారంభించారు. తిరుపతిలో స్వామివారి దర్శనం సామాన్యులకు అందని ద్రాక్షగా మిగులుతోన్న తరుణంలో ఈ ప్రాంతీయుల దర్శనార్థం ప్రత్యేక ఆలయాన్ని నిర్మించారు. తిరుమల మాదిరిగా ఆలయం ఉండడంతో కార్తీక ఏకాదశి రోజున భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయం మొదటి అంతస్తులోనుండగా.. 20 మెట్లు ఎక్కి పైకి వెళ్లే క్రమంలో రైలింగ్ ఊడిపోయింది. దీంతో ఒకరిపై ఒకరు పడిపోవడంతో తొక్కిసలాట జరిగింది. తొక్కిసలాటలో మహిళా భక్తులు ఎక్కువగా చనిపోయారు. మొత్తం తొమ్మిది మందికి పైగా చనిపోగా, ఐదుగురు ఆచూకీని గుర్తించగలిగారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం సంతాపం వ్యక్తం చేశారు. కాగా ఈ ఘటనపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. హుటాహుటిన శ్రీకాకుళం జిల్లా పలాస బయల్దేరారు. మరోవైపు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు భోపాల్ పర్యటనను రద్దు చేసుకుని తన నియోజకవర్గానికి బయల్దేరు. మరోవైపు ఘటనా స్థలాన్ని మంత్రి కింజరాపు అచ్చెనాయుడు సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

## మగ్దమ్ షావలి దర్గాకు తెదేపా పార్టీ నాయకులతో కలిసి చెద్దర్ సమర్పించిన మేడా విజయ శేఖర్ రెడ్డి



నందలూరు,నవంబర్ 1 (ఎల్లో సింగం ప్రతినిధి)
నందలూరు మండలంలో ఎంతో ప్రసిద్ధి చెందినా మగ్దమ్ షావలి దర్గాకు ఉరుస్ మహెూత్సవాల సందర్భంగా దర్గా పీఠాధిపతులు ఆహ్వాన మేరకు ముఖ్యఅతిథిగా తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి హాజరయ్యారు. దర్గా కమిటీ మెంబర్లు ఘనంగా శాలువాతో సత్కరించి 25 మంది ముజావర్ల ప్రదర్శన తోటి భారీగా స్వాగతం పలికారు. అనంతరం పీఠాధిపతి మొహినుద్దీన్ హుసేని,స్వగృహం నుండి దర్గా వరకు మేడా విజయ శేఖర్ రెడ్డి చెద్దరును మరియు పూల హారాలను తీసుకపోయి దర్గాలో సమర్పించారు. గురువులయ్య ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మేడా విజయ శేఖర్ రెడ్డిఆశీర్వదించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు ఉరుసు జరిగినా వేలాదిమందిగా ముస్లిం హిందు సోదరులు మత సామ్రాస్యాన్ని అద్భుతంగా పాటించి అన్ని మతలకు సంబంధించిన పండుగలాగా జరుపుకోవడం ఇక్కడ ఒక అన్యవతి అని తెలిపారు. ప్రతి సంవత్సరం 10 లక్షలకు పైబడి ఖర్చుపెట్టి ఏమాత్రం వైభవాన్ని తగ్గకుండా ముస్లిం సోదరుల ప్రతిష్టను కాపాడుతూ దర్గాకు ఉన్న పవిత్రతను కాపాడుతున్న ఉరుసు నిర్వహిస్తున్న పీఠాధిపతులకు అభినందనలు తెలిపారు. దర్గా పీఠాధిపతులకు వారి వంతు సహాయం ఎప్పుడు ఉంటుందని నందలూరు మండల ముస్లిం సోదరులకు ఎప్పుడు అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబుసూర్యనారాయణ,టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, నందలూరు మండల తెదేపా పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు పఠాన్ మెహర్ ఖాన్,హ్యూమన్ రైట్స్ మైనార్టీ చైర్మన్ సయ్యద్ జుల్ఫికర్, గుజ్జల ఈశ్వరయ్య,టిడిపి సీనియర్ నాయకులు మండెం నాగరాజు. మట్టిబాబు. ఎల్లంరాజు పల్లి శ్రీనివాసులు రెడ్డి,ఆడపూరు గురుకుల పాఠశాల చైర్మన్ ఇరువురి మురళి,టీడీపీ నాయకులు తుమ్మది శివకుమార్, రైల్వే కాంట్రాక్టర్ శివ నరసింహులు,తెదేపా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిన వివాహ శుభకార్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడా విజయ శేఖర్ రెడ్డి





పెంచలకోన, నవంబర్ 1,(ఎల్లో సింగం ప్రతినిధి)
నందలూరు మండలం లేబక గ్రామానికి చెందిన ఒంటిమిట్ట కోదండ రామస్వామి నిత్య అన్నదానం స్టాపికులు సంజీవ రాయుడు మేనల్లుడు వివాహ వేడుకలు పెంచలకోన లక్ష్మీ నరసింహ ఆలయంలో నిర్వహించగా వారి పిలుపుమేరకు వారి వివాహ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులను టీడీపీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ఆశీర్వదించారు. అదే వివాహనికి హాజరైన టీడీపీ అధికార ప్రతినిధి కోదూరు బాలసుబ్రమణ్యం. మరియు ఆర్టీసీ రీజినల్ మాజీ చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు లను మర్యాదపూర్వకంగా కలిసి ఆప్యాంగా పలకరించారు.
ఈ కార్యక్రమంలో లేబాక గ్రామ సర్పంచ్ లంకయ్య గారి వెంకట నరసయ్య, టంగుటూరు ఎంపిటిసి భువన బోయిన పెంచలయ్య, సంజీవ రాయుడు,బిగ్గల బాబు, గుగ్గిళ్ళ సుబ్బరాయుడు,రాము యాదవ్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఉరుసు మహెూత్సవంలో పాల్గొన్న రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి



నందలూరు నవంబర్ 1,(ఎల్లో సింగం ప్రతినిధి)
నందలూరు మండలంలో టంగుటూరు రోడ్ లో శుక్రవారం సాయంత్రం ఉరుసు మహెూత్సవ నిర్వహణ కమిటీ అజం భాష,మహబూబ్ బాషా ఆహ్వానం మేరకు రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేడుకలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు సాధర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ నందలూరు మండలంలో ఉరుసు మహెూత్సవంలో పాల్గొనడం ఎంతో అందంగా ఉందని,ప్రతి వేడుక ఎంతో ప్రత్యేకమైనదని, ఉరుసు మహెూత్సవ నిర్వహకులు ఎంతో గొప్పగా ఈ వేడుకలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్, నందలూరు మండల టిడిపి అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, సర్పంచ్ యానాది, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, సుధీర్ గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శివ, సర్పంచ్ రాము,గంగాధర్, రాజంపేట టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ రాజు,సురేష్,సుబ్బనరసయ్యా, నారప శెట్టి శివ,అల్తాఫ్,మస్తాన్,జానీ, రహీం,పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగినది.

## పొల్లలో అయ్యప్ప దీక్ష క్రమ శిక్షణ పరమైన కఠిన దీక్ష



సీతంపేట ఎల్లోసింగం)
సీతంపేట మండలం పోల్ల సన్నిధానం లో కార్తీక ఏకాదశి సందర్భంగా గురు స్వాములు మండంగి ప్రకాశం ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిం చారు. అయితే ఈపూజ కార్యక్రమం లో ఈ సన్నిధానం నుండేకాకుండా స్థానికంగా ఉన్నమిగిలిన సన్ని ధానం ల నుండికూడా స్వాములు వచ్చి భజనకార్యక్రమం లో పాల్గొని తమపాటలు శరణ ఘోష్ లతోపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ పూజ కార్యక్రమాన్ని సీని యర్ స్వాములు శ్యాం, శేఖర్ బాబు,కీషోర్ అప్పారావు లుపూజ కార్యక్ర మాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

# సంక్షేమ పథకాల అమల్లో ముందంజలో కూటమి ప్రభుత్వం

## జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్





రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):
అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం పాడేరు పంచాయతీ ముల్లుమెట్ట గ్రామంలో రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆయన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. గ్రామస్తులతో మాట్లాడి గ్రామ సమస్యలను తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ ఎన్టీ రామారావు ఆవిష్కరించిన సంక్షేమ భావజాలాన్ని కొనసాగిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను బలంగా అమలు చేస్తోందని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు ?4,000, వికలాంగులకు ?6,000, ఒంటరి మహిళలకు ?4,000, సికిల్ సెల్ రోగులకు ?10,000, పెరాలిసిస్ రోగులకు ?15,000, వితంతువులకు ?4,000 పెన్షన్ అందజేస్తోందని ఆయన పేర్కొన్నారు. అలాగే, గత ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం నిర్లక్ష్యానికి గురయ్యాయని, కూటమి ప్రభుత్వమే అభివృద్ధి%-%సంక్షేమాలను సమతుల్యంగా అమలు చేస్తోందనిఅన్నారు.త్వరలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడతుందని తెలిపారు. ప్రతి కుటుంబ ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిసిసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, ఎంపీటీసీ గుడెపు ఉషారాణి, క్లస్టర్ ఇంచార్జీ రమేష్ నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు భవాని రాము, దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి వైస్ సర్పంచ్ బూరెడ్డి రాము కొణతాల ప్రశాంత్ ఈఓ పి ఆర్ డి రమేష్ అచ్చి బాబు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాశీబుగ్గ ఘటన దురదృష్టకరం



శ్రీకాకుళం: ఎల్లో సింగం న్యూస్
శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో గల వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ఘటన దురదృష్టకరమని ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు విచారం వ్యక్తం చేశారు.
కార్తీక మాసం కావడంతో కాశీబుగ్గలో గల వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు ఒక్కసారిగా పోటెత్తడంతో భక్తుల మధ్య జరిగిన తొక్కిసలాటలో పదిమంది మృత్యువాత పడ్డారు.తొక్కిసలాట ఘటనపై విక్కుర్తి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవాలయాలలో కార్తీకమాసం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో పదిమంది చనిపోవడం పట్ల శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. అదే ఘటనలో గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తోందన్నారు. ఆలయాలలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చినప్పుడు భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. దేవస్థానాలకు వెళ్లినప్పుడు భక్తులు సమన్వయంతో వ్యవహరిస్తూ, భక్తి శ్రద్ధలతో ఓపికగా మెలగాలని సూచించారు.



విజయనగరం:: ఎల్లో సింగ్ న్యూస్.
(నవంబర్ , 1 వ తేది ) ఈ రోజు 41వ డివిజన్ లో వున్నా MH SCHOOL ఏరియా లో విజయనగరం జిల్లా కలెక్టర్ గారు మరియు విజయనగరం మున్సిపల్ కమీషనర్ గారు NTRభరోసా పెన్షన్ ""పంపిణీ కార్యక్రమం లో పాలుగోన్నారు, ఈ కార్యక్రమం లో 41 వ డివిజన్ ఇంచార్జ్ శ్రీమతి అనురాధ (బేగం ), క్లస్టర్ షేక్ మస్తాన్ వలీ, మరియు యువ నాయకుడు పెనుమత్స రాజు డివిజన్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు హాజరావడం జరిగింది.

## దివంగత మాజీ ఎమ్మెల్యే సోమ కుమారుడు సురేష్ కుమార్‌కు ఫోన్ లో శుభాకాంక్షలు, ఇచ్చిన మాట నెరవేర్చిన చంద్ర బాబు: జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):
దివంగత మాజీ ఎమ్మెల్యే సీవేరి సోమ గారి కుమారుడు సురేష్ కుమార్ కారుణ్య నియామకం ద్వారా డిప్యూటీ తహసీల్దార్ హోదాలో నియమితులైన సందర్భంగా, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, సీవేరి సోమ గారు ప్రజల కోసం పనిచేసిన నాయకుడని, ఆయన సేవా స్ఫూర్తిని సురేష్ కొనసాగించడం గిరిజన సమాజానికి గర్వకారణమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకు అనుగుణంగా సోమ కుటుంబానికి న్యాయం కావడం సంతోషకరమని తెలిపారు. ఇచ్చిన మాట నెరవేర్చిన చంద్ర బాబు నాయుడు అని సోమ కుటుంబాన్ని ఆదుకున్నందుకు చంద్ర బాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.సురేష్ కుమార్ ప్రజలకు సేవ చేస్తూ నిబద్ధతతో పనిచేసి ప్రజావిశ్వాసాన్ని నిలబెట్టాలని, గిరిజన యువత అభివృద్ధికి ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు.

## జాతీయ ఐక్యతా దినోత్సవం పురస్కరించుకొని పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన యల్లటూరు శ్రీనివాసరాజు



రాజంపేట నవంబర్ 1,(ఎల్లో సింగం ప్రతినిధి)
రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం.యల్లటూరు భవన్ నందు రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్యల్లటూరు శ్రీనివాసరాజుభారత తొలి ఉప ప్రధాని, హోంమంత్రి పటేల్ జయంతి సందర్భంగా అయిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారు అని. అతని అసాధారణమైన నాయకత్వానికి, జాతీయ సమైక్యతకు లొంగని నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన పటేల్ "భారతదేశపు ఉక్కు మనిషి"గా పిలుస్తారు అని. జాతీయ ఐక్యతా దినోత్సవం విభిన్న రాచరిక రాష్ట్రాలను ఒకే దేశంగా ఏకం చేయడానికి, భారతదేశ ప్రజలలో సంఘీభావ స్ఫూర్తిని పెంపొందించడానికి ఆయన చేసిన ప్రయత్నాలను గుర్తు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు యల్లటూరు శివరామరాజు,షబ్బీర్ అహ్మద్,మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబూ బకర్,నీటి సంఘం చైర్మన్ నారదాసు రామచంద్ర,పత్తి నారాయణ, లక్ష్మీపతి రాజు,బిజెపి నాయకులు వినోద్ వర్మ, గాజుల కులాయప్ప,ప్రసాద్, కొమ్మినేని సుబ్బరాయుడు, మౌలా,గూడూరు శ్రీనివాసరాజు,శంకరరాజు, సురేంద్ర,సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పల్లగిరి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు

## -ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని ,ప్రభుత్వ విప్, ప్రభుత్వ విప్



నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్
మండలంలో పల్లగిరి గ్రామం సెంటర్ వద్ద తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాద్ చిన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ %-%"నందమూరి తారక రామారావు ఆంధ్రుల గర్వకారణం. ఆయన ప్రజా నాయకత్వం, సామాజిక న్యాయం పట్ల నిబద్ధతే తెలుగు దేశం పార్టీకి ప్రేరణ" అని పేర్కొన్నారు. ఆయన కలల రాష్ట్రం నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు."ఎన్టీఆర్ ఇచ్చిన ఆత్మగౌరవ భావన ప్రతి తెలుగు మనిషిలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన ఆలోచనలు, ప్రజల పట్ల ప్రేమ మాకు మార్గదర్శకం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, వివిధ హోదాల చైర్మన్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్,వివిధ హోదాల డైరెక్టర్లు,కూటమి నేతలు, గ్రామ ప్రజలు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించారు. పూలదండలు, జయజయధ్వానాలతో కార్యక్రమ స్థలం ఉత్సాహంగా మారింది.

# గ్రామాలలో సంక్షేమ, సహాయ కార్యక్రమాల వెల్లువ

## - డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు

శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం నెల మొదటి తారీకు ఉదయాన్నే సంక్షేమ పథకాలు అయినా సామాజిక పెన్షన్ల పంపిణీ, రేషన్ సరుకుల పంపిణితో ఇది మంచి ప్రభుత్వం అనిపించుకున్న కూటమి ప్రభుత్వం వీటికి తోడు ఈరోజు సహాయక కార్యక్రమంలో భాగంగా మొంథా తుఫాను భాదితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయుట జరిగింది దీనితో పల్లెలలో గ్రామాలలో ప్రజలు సంతోషంతో ఇది మంచి ప్రభుత్వం అని కొనియాడుచున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యాలతో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉండిన కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి నెల మొదటి తారీకున ఎన్టీఆర్ సామజిక పింఛన్లు పంపిణి చేస్తూ ఇది మంచి ప్రభుత్వం అని రుజువు చేసుకుంది ఈ సందర్భంగా ఉదయాన్నే పింఛన్ పంపిణి చేస్తున్న సచివాలయ సిబ్బంది కి అభినందనలు. ఈ రోజు ఒక వైపు పింఛన్ పంపిణి చేస్తూ, మరోవైపు మొంథా తుఫాను బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. తుఫాను పరిస్థితులను ముందుగా అంచనా వేసి పార్టీలకు అతీతంగా పునరావాస కేంద్రాలకు తరలించి ప్రాణ, ఆస్థి నష్టం జరుగకుండా గౌరవ శాసనసభ్యులు గారి సూచనలు మేరకు కర్తవ్య నిర్వహణ చేసిన మండల రెవెన్యూ అధికారి మరియు రెవెన్యూ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు అదేవిదంగా గ్రామ రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి కి అభినందనలు. గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలనేదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ రోజు నుంచి నవంబర్ నెల రేషన్ పంపిణి చేస్తూనే, తుఫాన్ సహాయం నిత్యావసర వస్తువులు పంపిణి చేస్తున్న రేషన్ డీలర్ ను



ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో VRO వెంకటేశ్వర రెడ్డి, నర్రా హరికృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష ఫలితం

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ



ముదినేపల్లిఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష ఫలితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ...నంబర్ ఒకటో తారీకు అనగానే చాలామందికి గుర్తుకు వచ్చేది ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం. బి.జే.పి.నాయకులు,ఆర్య వైశ్య నాయకులు మాడుగుల పూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా ముదినేపల్లి సెంటర్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్య వైశ్య నాయకులను ఉద్దేశించిమాట్లాడుతూ,పేరుపేరునా అందరిని పలకరిస్తూ, వి.హెచ్.పీ. నాయకులు, బి.జే.పి. నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు,వికాస్ కాలేజీ విద్యార్థులు మరియు అధ్యాపకులు,కొత్తూరు సుబ్బారావు,,కారుమూరి వెంకటేశ్వరావు,బుద్ధ రామకృష్ణ, కొల్లిపర చలపతి,కోటేశ్వరరావు, స్వామి, మణికంఠ, వాసు,తదితరులు, ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొని ఘన నివాళులు అర్పించి పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి చేసిన సేవ మరువలేనిదని, అందరూ మంచి ఆశయ సాధనతో ప్రజలతో మమేకమవుతూ ప్రజా సేవ చెయ్యాలని మాడుగుల పూర్ణ చంద్రరావు మీడియా ద్వారా తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ఆర్య వైశ్య సభ్యులు పాల్గొన్నారు



విజయవాడ ఎల్లో సింగం

ఈరోజు 1-11-2025 విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎంఎల్ఏ మరియు ప్రభుత్వ విప్ శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు గారు NTR నగర్ నందు నూతనంగా నిర్మిస్తున్న నాగవంశం కళ్యాణ మండపం పనులను ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణారావు గారితో కలసి పర్యవేక్షించి మొదటి అంతస్తుకు నిధులను అందచేస్తానని, బిసిలను ఆదుకునేది,మేలుచేసేది తెలుగుదేశం పార్టీ,కూటమి ప్రభుత్వం అని తెలుపుతూ సంబంధిత అధికారులకు కళ్యాణమండపం పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగవంశం నాయకులు,డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహ చట్టం పై ఎఫ్ ఆర్టీఐ పని తీరు భేష్: కమిషనర్ సునీల్




మంగళగిరి:ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

సహ చట్టం పై ఎఫ్ ఆర్టీఐ పని తీరు భేష్: కమిషనర్ సునీల్మంగళగిరి, సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పిస్తున్న ఫోరమ్ ఫర్ ఆర్టీఐ పనితీరు పట్ల రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ హర్షం వ్యక్తం చేశారు. ఏపీ రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో ఎఫ్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ మర్యాద పూర్వకంగా రాష్ట్ర కమిషనర్ చావలి సునీల్ ను కలిశారు. జిల్లాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అవినీతి అరికట్టడంలో జరిమానాలు విధించి, క్రమశిక్షణా చర్యలు తీసుకోమని, హియరింగ్ కేసులకు హాజరయ్యే యాక్టివిస్టులకు ఖర్చుల నిమిత్తం 19(8) అమలు చేయాలని కోరారు. అదేవిధంగా ఏపీ విభజన తర్వాత కమిషన్ కార్యాలయంలో చావలి సునీల్ ఇతర కమిషనర్ లను కలుపుకొని ఆర్టీఐ దినోత్సవం జరపటం మంచి పరిణామంగా చంద్రమోహన్ పేర్కొన్నారు. ఆర్టీఐ సంఘాలతో రాష్ట్ర,జిల్లా సమన్వయ కమిటీ లు ఏర్పాటు చేయాలని, బ్లాక్ మెయిల్ కు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కమిషనర్ సునీల్ స్పందిస్తూ ఎఫ్ ఆర్టీఐ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు.ప్రత్తిపాటి వెంట రాజధాని అమరావతి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అశోక ఉన్నారు.



కైకలూరు ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

పెద్దింట్లమ్మ తల్లి ఆలయంలో ప్రారంభమైన మాలాధారణ కొల్లేటికోట గ్రామం లో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానందు ది.01/11/2025వ తేది నుండి15/12/2025వ వరకు శ్రీ పెద్దింటి అమ్మ వారి మండల మాల ధారణ దీక్షలు జరుగుతాయని ఈ రోజునుండి ఆనగా ది.01/11/2025 ఉదయం 5 గంటల నుండి పెద్దింతమ్మతల్లి ఆశీస్సులతో మాలధారణ కార్యక్రమం ప్రారంభించబడిందని, ఆలయ ఉప ప్రధాన అర్చకులు పెటేటి పరమేశ్వరరావు, గురు పెద్దింటి అమ్మ, మరియు ఆలయ అర్చకులు ఈ రోజున 46 మంది భక్తులుకు పైగా పెద్దింట్లమ్మ అమ్మ వారి మాలా ధారణ ధరించే కార్యక్రమం జరిగిందని,అమ్మ వారి మాలాధారణలు భక్తులందరూ ధరించాలని అమ్మవారి అనుగ్రహ,కృపా,కటాక్షాలకు, అమ్మ వారి అసిస్సులు పొందాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి కూచిపూడి శ్రీనివాస్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలియజేసినారు

## హాస్పిటల్ చైర్మన్ ఆధ్వర్యంలో సర్వజనులకు ప్రార్థన మందిరం

### వారితో కలిసి పేషెంట్లకు పళ్ళు పంపిణీ





నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

నందిగామ ఏరియా హాస్పిటల్ చైర్మన్ ఆధ్వర్యంలో సర్వజనులకు ప్రార్థన మందిరం వారి తో కలిసి పేషెంట్లకు పళ్ళు పంపిణీ ఈ కార్యక్రమంలో పాస్టర్ సోయాన్ రాజు మాట్లాడుతూ న్యూజిలాండ్ వారి సహకారంతో హాస్పిటల్ చైర్మన్ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు చొరవతో ఏరియా హాస్పటల్లో పేషెంట్లకు పళ్ళు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది మాకు సహకరించిన ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ కె వి సత్యనారాయణ వారికి చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేసిన సర్వజనులకు ప్రార్థనా మందిరం పాస్టర్ సోయన్ రాజు

# పాఠశాల పరిసరాల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా సదుపాయాలు కల్పించాలి..!

## -దొర్నిపాడు మండలం అమ్మిరెడ్డి నగరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థుల ఇబ్బందులు

నంద్యాల జిల్లా:ఎల్లో సింగం",ప్రత్యేక ప్రతినిధి

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని దొర్నిపాడు మండలం అమ్మిరెడ్డి నగరం గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (%ఖ+దీఎ%)లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న ఇబ్బందులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. స్కూల్ ముఖద్వారం వద్ద వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల విద్యార్థులు తరగతులకు వెళ్లడం కష్టంగా మారింది. కొద్దిపాటి వర్షం కురిసినా అక్కడ నీరు చెరువును తలపించేలా నిలిచిపోతుంది. ఫలితంగా విద్యార్థులు కాళ్ల లోతు నీటిలో నడుస్తూ స్కూల్ చేరాల్సి వస్తోంది. పలు రోజులుగా సమస్య కొనసాగుతున్నా పరిష్కారం కనిపించడం లేదు.స్థానిక






ప్రజలు, తల్లిదండ్రులు పలుమార్లు అధికారులను, గ్రామ పంచాయతీని సంప్రదించినా పెద్దగా స్పందన గ్రామ పంచాయతీని సంప్రదించినా పెద్దగా స్పందన లభించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థులు మురికినీటిలో నడుస్తూ స్కూల్‌కు వస్తున్న దృశ్యం మనసును కలచివేస్తోంది. ఇది చిన్నపిల్లల భద్రతకు ముప్పుగా మారకముందే చర్యలు తీసుకోవాలి" అని స్థానికులు చెబుతున్నారు.ప్రజలు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియ ఈ సమస్యపై దృష్టి సారించాలని, విద్యార్థుల కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పాఠశాల పరిసరాల్లో నీరు నిలిచిపోకుండా సదుపాయాలు కల్పించి, విద్యార్థులు సురక్షితంగా స్కూల్ చేరే విధంగా చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు సూచిస్తున్నారు.

---

# ప్రతిష్టాత్మకంగా సామాజిక పెన్షన్ల పంపిణీ

## టీడీపి నాయకురాలు గులివిందల లీలావతి

విజయవాడ ఎల్లో సింగం

ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ బోండా ఉమా మహేశ్వరరావు గారి నాయకత్వంలో.సెంట్రల్ నియోజకవర్గ డ్వాక్రా అంగన్వాడీ మహిళా అధ్యక్షురాలు గులివిందల లీలావతి న్యూ రాజరాజేశ్వరి పేట 57వ. డివిజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల ఒకటో తారీకున ఇస్తున సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది, ఆమె మీడియాతో మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చన ఏడాదిన్నర కాలంలోనే సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ అధికారంలోకి వచ్చి రాగానే పెన్షన్లు పెంచడమే కాదు,బకాయిలు కూడా చెల్లించి మనసు చాటుకున్న మన గౌరవం ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు వికలాంగులు,వితంతువులు, వృద్ధులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు,ఒంటరి మహిళలు ఇలా అందరికీ పెన్షన్లు పెంచారు. ఏడాదికి రూ 33 వేల కోట్లు కేవలం పెన్షన్ల కోసమే ఖర్చు చేయడం ఈ



కూటమి ప్రభుత్వ ఘనత చెప్పుకోవాలని గులివిందల లీలావతి అన్నారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు గారు,టిడిపి సీనియర్ నాయకులు గులివిందల సాంబశివరావు గారు,57వ.డివిజన్ మహిళా అధ్యక్షరాలు ఖమ్మం మెట్టు శృతి గారు,బావిశెట్టి సరోజని గారు,కళ్లేపల్లి ఉషరాణి గారు,రేణుక గారు.కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.







విజయవాడ ఎల్లో సింగం

1-11-2025న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మరియు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట (NTR నగర్)నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పెన్షన్ అందచేసిన లిఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ.ఎరుబోతు.రమణారావు

---

# మోంధా తుఫాన్ ముంపు పైర్లుని పరిశీలించిన కోటప్రోలు కృష్ణ

ముదినేపల్లి: ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి::::

మోంధా తుఫాన్ ముంపు పైర్లుని పరిశీలించిన కోటప్రోలు కృష్ణ బి.జే.పి.రాష్ట్రపార్టీ అధ్యక్షులు మాధవన్ పిలుపుతో కైకలూరు నియోజకవర్గ ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ ఆదేశానుసారం బి.జే.పీ.పార్టీ ఏలూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో ముదినేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో రైతులని కలసి పైర్లు ని పరిశీలించారు రైతులు పైరులకి శక్తిమించి అధిక ఖర్చులు పెట్టి వ్యవసాయం చేస్తూన్న రైతుల నెత్తిపై రోకటి పోటులా భారమైందని, పొట్ట దశలో వున్న పైర్లు మరికొద్దీ రోజులలో పూర్తి స్టాయిలో ధాన్యంగా తయారయ్యే దశలో మోంధాతుఫాన్ తీవ్ర నష్టాన్ని కలిగించిందని, పైర్లు తయారయ్ ధాన్యం గా మారే దశలో,అంతరాయం ఏర్పడి ధాన్యంగా తయారవ్వక,తప్పలుగానే ఉంటున్నాయని,ధాన్యం తయారైయ్యే ఎదుగుదల కాకుండా తీవ్ర నష్టం వాటిల్లిందని, ముందు చూపుతో ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ రైతుల అవసరాన్ని గుర్తించి అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసి పంట కాల్వలు,పొలాల్లోని నీరు బయటకు వెళ్లేలా మురుగు కాల్వలు పై పూడిక తీతలు తీయించి, గుర్రపు డెక్క, వ్యర్థాలను యంత్ర పరికరాలద్వారా,ఎన్.అర్.జీ.ఎస్. కూలీల ద్వారా తొలగించుట చేత తుఫాన్ నీరు నిల్వ ఎక్కువగా నిలవకుండా నీటి పారుదల జరిగిందని,రైతులకు పూర్తి స్తాయి నష్టం కలగకుండా మేలు జరిగిందని, ఇప్పటికి 15,000 హెక్టార్లు వ్యవసాయానికి సంబంధించి నష్టం వాటిల్లినదని, పైరు దశలో వున్న పొలాలలోని నష్టాన్ని కూడా గుర్తించి అందరి రైతులకి కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా పీ.ఏం.మోడీ



ప్రవేశపెట్టిన పసల్ భీమా ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూస్తామని, వ్యవసాయ అధికారులతొ మాట్లాడామని, కామినేని శ్రీనివాస్ పర్యటన లో అధికారులు తెలియచేసిన ప్రకారంగా యుద్ధ ప్రాతిపధికన చిన్నకొమ్మిలేరు డ్రైన్,,పెద్దగొన్నూరు మెయిన్ డ్రైన్లను యంత్రపరికరాలద్వారా,,కూలీల ద్వారా పొలాల్లోని మిగుల నీటిని బయటకు కాలువల ద్వారా పంపించటానికి పనులు చేయిస్తున్నారని, ప్రతి రైతు,ప్రతి కౌలు రైతుకూ ఎన్.డీ.ఎ. పార్టీ నాయకులు,కార్యకర్తలు, అండగా నిలబడి అధికారులుకి తెలియ చేస్తున్నారని,కోటప్రోలు కృష్ణ మీడియా ద్వారా తెలియచేసారు.ఈ కార్యక్రమం లో బి.జే.పి.నాయకులు, కార్యకర్తలు,రైతులు,కౌలు రైతులు,పాల్గొన్నారు

---

# బచ్చు అచ్చమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ముక్కా సాయి వికాస్ రెడ్డి





చిట్వేల్, నవంబర్ 1ఎల్లో సింగం ప్రతినిధి

చిట్వేల్ మండలం, నగిరిపాడు పంచాయతీ, వెంకటరాచపల్లి గ్రామ నివాసి శ్రీమతి బచ్చు అచ్చమ్మ మరణించారని తెలుసుకొని,రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తరువాత ఆయన, బచ్చు అచ్చమ్మ కుటుంబ సభ్యులను కలసి సాంత్వన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు పాలుపంచుకున్నారు

---

# మదనపల్లి నియోజకవర్గంలో పలు శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు

మదనపల్లి (ఎల్లో సింగం)

మదనపల్లి నియోజకవర్గంలో పలు శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ,జనసేన నాయకురాలు దారం అనిత, హరి, టిడిపి యువ నాయకులు ఖాన్,చంటి రాయల్, బిజెపి యువ నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

